RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -289 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 31 ఆగస్టు 2025



## యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి

- ప్రధాని మోదీకి జెలెన్‌స్కీ ఫోన్..!



2లో

# రాష్ట్ర అభివృద్ధికి రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు

**కుప్పం బ్రాంచ్ కెనాల్‌కు కృష్ణా జలాలు విడుదల.. జలహారతి**

**రాయలసీమకు నీళ్లు వస్తే వైసీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు: సీఎం చంద్రబాబు**

**పోలవరం-బనకచర్ల అనుసంధానంతో కరవుకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ**

**'స్త్రీ శక్తి'తో ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని భరోసా**

**ఎనిమిది సార్లు గెలిపించిన కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటానని ఉద్వేగం**



**కుప్పం ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి** :రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు- చెరువులు ఉన్నాయి. మిగతా2లో...

## దసరా తర్వాత 'త్రిశూల్'

కూటమి 15 ఏళ్లు కొనసాగాలి...

జనసేన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిన పవన్!




2లో




## సెప్టెంబర్ 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**అమరావతి,ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి**ఏపీ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. దీనికి సంబం ధించిన వివరాలను అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఇక మహిళా ఎమ్మెల్యేలకు సెప్టెంబర్ 14, 15వ తేదీల్లో ప్రత్యేక మిగతా2లో...

## స్థానిక ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్




### తెలంగాణ కేబినెట్ నిర్ణయం

**రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం**

**ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు**



హైదరాబాద్ **ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి**తెలంగా ణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారం గా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది.



## ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి:**ఉత్తరాది రాష్ట్రాలను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఢిల్లీతోపాటూ ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా, జమ్ము కశ్మీర్ తదితర రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు ఎక్కడికక్కడ వరదలు సంభవించాయి. అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. మిగతా2లో...

## గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

**ఎరువుల కొరతపై విమర్శలు**

**పిసి ఘోష్ కాదు..సిసిసి ఘోష్ అంటూ ఎద్దేవా**

**కాళేశ్వరం మొదలు అన్ని అంశాలపైచర్చకు సిద్ధం**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వెల్లడి**



**హైదరాబాద్,ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి** : శనివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఎరువుల సంక్షోభంపై భారత రాష్ట్ర సమితి వినూత్న నిరసన చేపట్టింది. గన్‌పార్క్ వద్ద అమరులకు నివాళి అర్పించి అసెంబ్లీకి వచ్చారు. అమరుల స్థూపం

## సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్



**న్యూఢిల్లీ,ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి**ఖగోళ ప్రియులకు గుడ్‌న్యూస్. వచ్చే నెల సెప్టెంబర్ 7న అరుదైన సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడనున్నది. ఈ సమయంలో చంద్రుడు ఎరుపు రంగులో మెరిసిపోనున్నాడు. దీన్ని బ్లడ్‌మూన్‌గా పిలుస్తారు. భారత్‌తో సహా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో ఈ గ్రహణం స్పష్టంగా కనిపించనున్నది. అమెరికా ఖండంలో మాత్రం గ్రహణం కనిపించదని

## ప్రజలకు అనుగుణంగా పాలన: నారాయణ



2లో

# రాష్ట్ర అభివృద్ధికి రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు-లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పంలో పర్యటించిన ఆయన.. పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్లు వచ్చేసరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం



పరమసముద్రానికి నీళ్లు తీసుకొచ్చాం. 27 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి ఎక్కడికక్కడ నీళ్లు తరలిస్తున్నాం. కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. గతంలో రాయలసీమలో కరవు వస్తే.. పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నాం. నేను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే ఏ పనైనా జయప్రదమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నానది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదన్నారు. నదుల అనుసంధానం ఉపయోగాన్ని తెలంగాణ నేతలు తెలుసుకోవాలి. నీళ్లు సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచిస్తున్నా. నీళ్లు లేనప్పుడే వాటి విలువ తెలుస్తుంది. జలాశయాల్లో నీటి నిల్వ ఎంత ముఖ్యమో, భూమినే జలాశయంగా తయారు చేసుకోవడం అంతకంటే ముఖ్యం. ఒక యజ్ఞం ద్వారా అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నాం. దానిని భగ్నం చేసేందుకు వైకాపా అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. మీకు చేతనైతే అభివృద్ధి, సంక్షేమంలో పోటీపడండని పిలుపునిస్తున్న ట్లు చంద్రబాబు చెప్పారు. వైకాపా ఒక విషవృక్షంగా తయారైంది. మనం ఏ మంచి పని చేస్తున్నా అడ్డుకు నేందుకు ప్రయత్నిస్తున్నారని చంద్రబాబు మండి పడ్డారు. మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.

# ట్రంప్ సుంకాలు చట్టవిరుద్ధం

● అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పు

**వాషింగ్టన్,ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి**డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు చట్టవిరుద్ధమని అమెరికా ఫెడరల్ కోర్టు తీర్పునించింది. టారిఫ్‌లను విధించేందుకు అధ్యక్షుడికి విస్తత అధికారాలు లేవని స్పష్టం చేస్తూ, ఓ ఫెడరల్ అప్పీల్స్ కోర్టు సంచలన వాఖ్యలు చేసింది. ఈ తీర్పుపై డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడుకున్న నిర్ణయమని, దీనిపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేస్తామని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పేర్కొ న్నారు. ఈ తీర్పు ఇలాగే కొనసాగితే, అది అమెరికాను నాశనం చేస్తుందని ఆయన వ్యాఖ్యానిం చారు. కాగా ట్రంప్ సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకునేం దుకు వీలుగా ఈ తీర్పు అమలును అక్టోబర్ 14 వరకు కోర్టు నిలిపివేసింది. అప్పటివరకు ప్రస్తుతం ఉన్న టారిఫ్‌లు యథావిధిగా అమల్లో ఉంటాయి. ఈ తీర్పు సుప్రీంలో కూడా నిలబడితే, భారత్‌పై విధించిన 25 శాతం ప్రతిస్పందన సుంకం రద్దవుతుంది.

# సెప్టెంబర్ 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు అయ్యన్నపాత్రుడు తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు ఈ సదస్సుకు హాజరుకాబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని పేర్కొన్నారు. ముగింపు రోజున గవర్నర్ కూడా వస్తారని చెప్పారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

# ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయం..

(మొదటి పేజీ తరువాయి)

అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. ప్రధాన నదులు, వాటి ఉప నదులు ప్రమాదకర స్థాయిని మించి ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాలు, వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో జలవిలయానికి సంబంధించిన షాకింగ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# స్థానిక ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్డు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లీం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది. అయితే.. ఏదైనా తుది ఉత్తర్వులకు లోబడే ఉంటుందని స్పష్టం చేస్తూ.. తదుపరి విచారణను 2025 సెప్టెంబర్ 17కు వాయిదా వేసింది. ఈ క్రమంలో మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పేర్లను సిఫారసు చేసింది తెలంగాణ కేబినెట్.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఖరారు చేసింది. అయితే ఈ సారి అమీర్ అలీ ఖాన్ ప్లేసులో అజారుద్దీన్ కు అవకాశం కల్పించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ తరపున కొత్త అభ్యర్థికి అవకాశం రానుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై కేబినెట్‌లో కీలక చర్చ జరిగిందని, అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లులను ఆమోదిస్తాం అని పొంగులేటి అన్నారు. భారీ వర్షాలతో కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. పంట, ఆస్తి, రహదారుల నష్టం అధికంగా జరిగింది. వరద నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పాం. వర్షాల వల్ల జరిగిన నష్టం అంచనాల పై సెప్టెంబర్ 4న ఉన్నతాధికారుల సమావేశం నిర్వహిస్తాం అన్నారు. గోలల పాలసీ విధి విధానాలపై చర్చించాం. 2022 - 23 లో రబీ ధాన్యం సేకరణకు టెండర్లు పిలిచారు. మిల్లర్లకు ఇచ్చిన 7లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రికవరీ కాలేదు.. వారి పై పీడీ యాక్ట్ పెట్టడాని-కై-నా ప్రభుత్వం వెనకాడదు. మత్స్య సహకార సంఘాలకు పర్సనల్ ఇంచార్జీలను నియమించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్ట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.

# సెప్టెంబర్ 7న అరుదైన బ్లడ్ మూన్

**(మొదటి పేజీ తరువాయి)**శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఈ చంద్రగ్రహణం ఈ ఏడాది రెండోది కావడం విశేషం. తొలి చంద్ర గ్రహణం మార్చి 14న ఏర్పడగా, అది భారత్‌లో కనిపించలేదు. సెప్టెంబర్ 7న జరగబోయే గ్రహణం దేశంలో చాలా చోట్ల స్పష్టంగా కనిపించనున్నది. దాంతో సూతకాలం వర్తిస్తుందని జ్యోతిష పండితులు పేర్కొంటున్నారు. సెప్టెంబర్ 7న పెనుంబ్రల్ గ్రహణం రాత్రి 8.58 గంటలకు ప్రారంభమవుతుంది. పాక్షిక చంద్రగ్రహణం రాత్రి 9.57 గంటలకు మొదలవుతుంది. సంపూర్ణ గ్రహణం రాత్రి 11.30 గంటలకు మొదలవుతుంది. గరిష్ఠ గ్రహణం అర్ధరాత్రి 12.11 గంటలకు దర్శనమిస్తుంది. సంపూర్ణ చంద్రగ్రహణం రాత్రి 12.52 గంటలకు పూర్తవుతుంది. పాక్షిక గ్రహణం తెల్లవారు జామున 1.56 గంటలకు, పెనుంబ్రల్ గ్రహణం ఉదయం 2.55 గంటలకు ముగుస్తాయి. మొత్తం గ్రహణ దశలు కలిపితే 5.27 గంటలు ఉంటుంది. సంపూర్ణగ్రహణం 82 నిమిషాలు ఉంటుంది.

# ప్రజలకు అనుగుణంగా పాలన: నారాయణ

**నెల్లూరు,ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి** ప్రజల అవసరాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగడమే ప్రజాపాలన అని ఏపీ పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం అదే చేస్తోందని అన్నారు. వైకాపా ప్రభుత్వం మాపై కక్షతో అనేక పనులు నిలిపివేసిందని నారాయణ అన్నారు. నెల్లూరులో పర్యటించిన ఆయన.. 15వ డివిజన్ రౌండ్ తూము వద్ద రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని పనిచేయడమే సుపరిపాలన అన్నారు. నెల్లూరులో 6 వాటర్ ఎ÷-లాంట్ల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తామని చెప్పారు. జిల్లాలో మరికొన్ని బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైల్వే ట్రాక్‌ల వద్ద అండర్‌పాస్ బ్రిడ్జల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. డ్రెయిన్ల పనులు 10 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు.

# యుద్ధాన్ని ఆపి శాంతిని స్థాపించండి..

● ప్రధాని మోదీకి జెలెన్‌స్కీ ఫోన్..!

**న్యూఢిల్లీ,ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి:**ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోడిమిర్ జెలెన్‌స్కీ తమ దేశంలో యుద్ధాన్ని ఆపి శాంతి స్థాపన కోసం భారత్ కీలకంగా వ్యవహరించాలని కోరారు. తక్షణమే కాల్పుల విరమణ జరిగేలా చర్యలు తీసుకోవాలని, రాబోయే షాంఘై సహకార సంస్థ సదస్సు వేదికగా రష్యాకు బలమైన సందేశం పంపాలని ఆయన ప్రధాని నరేంద్ర మోదీని అభ్యర్థించారు. చైనా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు ఫోన్ చేసి మాట్లాడారు. గడిచిన నెల రోజుల్లో ఇద్దరు నేతలు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది రెండోసారి. ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటన ప్రకారం.. జెలెన్‌స్కీ ఉక్రెయిన్‌లోని తాజా పరిణామాలు, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు యూరప్ నేతలతో చర్చల వివరాలు ప్రధానితో పంచుకున్నారు. దీనికి ప్రతిస్పందనగా మోదీ, ఈ సంక్షోభానికి శాంతియుత పరిష్కారమే సరైన మార్గమని భారత్ ఎల్లప్పుడూ విశ్వసిస్తుందని పునరుద్ఘాటించారు. శాంతి సాధన కోసం చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఇరువురూ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని కూడా ఈ సందర్భంగా చర్చించారు. ఫోన్ సంభాషణ అనంతరం జెలెన్‌స్కీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. 'మా పట్టణాలపై వరుస దాడులు జరుగుతున్న సమయంలో శాంతి చర్చలు ఫలప్రదం కావు. తక్షణ కాల్పుల విరమణ జరగాలి. ఈ యుద్ధానికి ముగింపు ఇక్కడి నుంచే మొదలవ్వాలి' అని పేర్కొన్నారు. ఎస్‌సీవో సదస్సులో భారత్ రష్యా సహా ఇతర దేశాలకు స్పష్టమైన సంకేతాలు ఇవ్వగలదని ఆశిస్తున్నట్లు తెలిపారు. అలాగే, త్వరలోనే ప్రధాని మోదీని ప్రత్యక్షంగా కలుసుకోవాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రధాని మోదీ చైనాలోని టియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ హాజరవుతున్నారు. ఈ వేదికపైనే ఆయన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. ఈ కీలక భేటీకి ముందు జెలెన్‌స్కీ ప్రధాని మోదీకి ఫోన్ చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నది.

# గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నిరసన

(మొదటి పేజీ తరువాయి)

వద్ద కాసేపునిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇందులో భాగంగా కనీసం 15 రోజులపాటు- అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆయన గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలు కనీసం 15 రోజులు లేదా అంతకు మించి నిర్వహించినా తాము సిద్ధమే అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశాన్ని సభలో పెట్టినా.. అన్నింటికీ సరైన సమాధానం ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగం నుంచి మొదలుకొని ఏ అంశం పైననైనా సభలో చర్చకు పెడితే ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు- పేర్కొన్నారు. వ్యవసాయ విస్తీర్ణంతో పాటు- వ్యవసాయ సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ చేసిన కార్యక్రమాలు, పథకాల గురించి వివరిస్తామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన కాళేశ్వరం గురించి కూడా సమాధానం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, అది కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్ అని కేటీఆర్ విమర్శించారు

# దసరా తర్వాత 'త్రిశూల్' కార్యక్రమం

## కూటమి 15 ఏళ్లు కొనసాగాలి... జనసేన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించిన పవన్!

**ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్‌లో చారిత్రక విజయం తర్వాత జనసేన పార్టీ భవిష్యత్ ప్రయాణంపై ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి స్పష్టత ఇచ్చారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, రాబోయే దశాబ్దకాలానికి యువ నాయకత్వాన్ని సిద్ధం చేయడమే లక్ష్యంగా కీలక కార్యాచరణను ప్రకటించారు. విశాఖపట్నంలో నిర్వహించిన 'సేనతో సేనాని' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రానికి సుస్థిర పాలన అందించేందుకు ప్రస్తుత ఎన్డీయే కూటమి కనీసం 15 ఏళ్ల పాటు కొనసాగాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**సామాన్యుడి కోపం నుంచే జనసేన పుట్టింది**
జనసేన పార్టీ ఆవిర్భావం వెనుక ఉన్న స్ఫూర్తిని పవన్ కల్యాణ్ కార్యకర్తలతో పంచుకున్నారు. "ఇది ఏదో కులం, కుటుంబం, ప్రాంతం కోసం పెట్టిన పార్టీ కాదు. ఒక సగటు మనిషి గుండెల్లో రగిలే కోపం నుంచి, ఆవేదన నుంచి పుట్టిన పార్టీ జనసేన" అని ఆయన అన్నారు. గడిచిన 11 ఏళ్లలో తన వ్యక్తిగత జీవితాన్ని, సినిమాలను పక్కనపెట్టి కేవలం పార్టీ కోసమే జీవించానని గుర్తుచేసుకున్నారు. సినీ నటుల లోపల కూడా రగిలే అగ్నిగుండాలు ఉంటాయని అన్నారు. ఎన్నో అవమానాలు, కష్టనష్టాలు ఎదురైనా సిద్ధాంతాలకు కట్టుబడి నిలబడటం వల్లే చారిత్రక విజయం సాధ్యమైందని, పోటీ చేసిన ప్రతీచోటా గెలిచి 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించామని తెలిపారు. ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యల పరిష్కారం, ఏజెన్సీలో గిరిజనుల కష్టాలు తీర్చడం



వంటివి తనకు ఆత్మసంతృప్తినిచ్చాయని పేర్కొన్నారు. కేవలం సిద్ధాంతాలపై నమ్మకం ఉన్నవారే నేటికీ తనతో కలిసి నడుస్తున్నారని పవన్ స్పష్టం చేశారు.

**దసరా తర్వాత 'త్రిశూల్'.. నాయకత్వ వికాసమే లక్ష్యం**
పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు పవన్ కల్యాణ్ ఒక స్పష్టమైన ప్రణాళికను ఆవిష్కరించారు. దసరా పండుగ తర్వాత 'త్రిశూల్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీలోని ప్రతి క్రియాశీల సభ్యుడిని నేరుగా పార్టీ సెంట్రల్ కమిటీ నేతలతో అనుసంధానం చేస్తామని వివరించారు. దీని కోసం ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే పదేళ్లలో యువతను బలమైన నాయకులుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, 2030 నాటికి అనేకమంది శక్తివంతమైన నాయకులను రాష్ట్రానికి అందిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న వీరమహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ పదవుల్లో వారికి 33 శాతం కేటాయిస్తామని ప్రకటించారు. క్రమశిక్షణ, అంకితభావం, స్థిరత్వం ఉంటే ఎవరైనా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని యువతకు పిలుపునిచ్చారు.


**కూటమి పటిష్ఠంగా ఉండాలి**
ప్రస్తుత కూటమి ప్రభుత్వ స్థిరత్వంపై పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మనం బలహీనపడితే రాష్ట్రంలో మళ్లీ అరాచక పాలన వస్తుంది. కాబట్టి ఈ కూటమి చాలా కాలం కొనసాగాలి. రాష్ట్రానికి వచ్చే 15 ఏళ్ల పాటు రాజకీయ స్థిరత్వం చాలా అవసరం" అని ఆయన అభిప్రాయపడ్డారు. భాగస్వామ్య పక్షాల మధ్య చిన్న చిన్న సమస్యలు తలెత్తితే వాటిని సామరస్యంగా చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. 2019-24 మధ్య కాలంలో తమ పార్టీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా, ఎన్నడూ ప్రధాని లేదా హోంమంత్రి సహాయం కోరలేదని, ఆత్మగౌరవంతోనే నిలబడ్డామని గుర్తుచేశారు.
ప్రజాస్వామ్య వ్యవస్థలో హింసకు తావులేదని, తాను విప్లవ మార్గాన్ని ఎంచుకోలేదని పవన్ పేర్కొన్నారు. రాజకీయాలంటే వ్యాపారం కాదని, ప్రజాసేవ అని నమ్మి నిస్వార్థంగా పనిచేస్తున్నందునే మంచి ఫలితాలు వస్తున్నాయని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సభ జనసేన శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు, పార్టీ భవిష్యత్ ప్రయాణంపై ఒక స్పష్టమైన మార్గదర్శినిగా నిలిచింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వినాయక మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:**
నంద్యాల పట్టణంలో వినాయక చవితి 4 వ రోజు లో భాగంగా 6 వార్డు నందు శ్రీరామయువసేన మరియు 38వ వార్డు ఎస్.పి.వై రెడ్డి టౌన్ షిప్ నందు చత్రపతి శివాజీ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. వినాయక చవితిని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఎలాంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని ఏదైనా సమస్య తలెత్తితే నా దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు ఎన్ఎండి ఫిరోజ్ గారిని ఘనంగా



సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, 6 వార్డు టిడిపి ఇంచార్జ్ పల్లె వెంకటసుబ్బయ్య , 38 వార్డు టిడిపి ఇంచార్జ్ బుగ్గరాముడు, చలం బాబు , 6 వార్డు విగ్రహదాత గోపాల్, పల్లె భీమశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పై పోరాటాలు చేయాలి.

## దేశంలో కార్పొరేట్ శక్తులకు పాలకులు ఊడిగం చేస్తున్నారు.

## సిపిఎం జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ శాఖ కార్యదర్శి, హోల్ టైమర్స్, పట్టణ, మండల కమిటీ సభ్యుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశం నకు నంద్యాల పట్టణ కార్యదర్శి దర్శనం. లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి రామచంద్రుడు, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు,జిల్లా నాయకులు రత్నమయ్య,పుల్ల నరసింహులు, బాల వెంకట్ లతోపాటు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్,మౌలాలి, పి వెంకట లింగం లతోపాటు గోస్పాడు, ఆళ్లగడ్డ,కోవెలకుంట్ల,పాణ్యం, గడివేముల, మహానంది మండలాల నాయకులు పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి. పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే కాలం పోరాటాల కాలమని, నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత 11 ఏళ్ల కాలంలో కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడంతో పాటు, దేశ సహజ సంపదను ఆదాని,అంబానీలకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. దేశంలో మతం పేరుతో ప్రజల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, పి4 పేరుతో పేద ప్రజలను బంగారు కుటుంబాలుగా మారుస్తామని చెప్పడంలో అర్థం లేదన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించకుండా, పరిశ్రమలు స్థాపించకుండా పేదలకు భూములు పంచకుండా పేదల జీవన పరిస్థితులను ఎలా మెరుగు పరుస్తారని ప్రశ్నించారు . స్మార్ట్ మీటర్ల పేరుతో అన్ని వర్గాల ప్రజల పైన మరోసారి విద్యుత్ చార్జీల భారాన్ని వేయబోతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ఆయన మండిపడ్డారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలను ఆందోళనకు సమయాత్తం చేయాలని ఆయన సిపిఎం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఎస్.పి.జి హై స్కూల్ హెచ్ఎం జీవలత రిటైర్డ్ ఫంక్షన్ కు హాజరైన ఎన్ఎండి ఫిరోజ్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:**
నంద్యాల ఎస్.పి.జి హై స్కూల్ గ్రౌండ్ లో జరిగిన హెచ్ఎం జీవలత రిటైర్డ్ ఫంక్షన్ కు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరవ్వడం జరిగింది. అనంతరం ఫిరోజ్ జీవలత దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే హెచ్ఎం జీవలత కుటుంబ సభ్యులు ఫిరోజ్ ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బర్డ్స్ సొసైటీ చైర్మన్ రాజారావు, మాజీ కౌన్సిలర్ కృపాకర్, 33 వార్డు టిడిపి ఇంచార్జ్ జోసఫ్, 38 వార్డు టిడిపి ఇంచార్జ్ బుగ్గరాముడు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ వారి లాటరీ ఎంపిక.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:**
శనివారం ఉదయం 8 గంటలకు నంద్యాల జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో పిజిఆర్ఎస్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బార్ అండ్ రెస్టారెంట్ పాలసీ 2025-28లో భాగంగా లాటరీ ద్వారా లైసెన్సుదారులను ఎంపిక కార్యక్రమానికి నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ చేతులు మీదుగా లాటరీ ద్వారా లైసెన్సు కేటాయింపు జరిగినది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. హనుమంత రావు పర్యవేక్షణలో, నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి యస్. రవికుమార్ ఆధ్వర్యంలో జరిగినది. నంద్యాల జిల్లాలో మొత్తం 19 బార్లు జనరల్ క్యాటగిరి, రెండు బార్లు గీత కులాలకు నోటిఫికేషన్ ఇవ్వగా, అందులో ఒక్కొక్క బార్ కు నాలుగు అంతకంటే ఎక్కువ దరఖాస్తులు దాఖలు అయిన వాటికి మాత్రమే లాటరీ ద్వారా లైసెన్సుదారులను ఎంపిక చేయాలి అని ప్రభుత్వ నిబంధన మేరకు మొత్తం 17 బార్లు జనరల్ క్యాటగిరి, ఒక బారు గీత కులాలకు చెందిన వాటికి మాత్రమే లాటరీ ద్వారా నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ లైసెన్సుదారులను ఎంపిక




చేశారు. నందికొట్కూరు మున్సిపాలిటీకి రెండు దరఖాస్తులు, డోన్ మున్సిపాలిటీకి దరఖాస్తులు ఏవి రాలేదు, అలాగే డోన్ గీతకులాలు వారికి కేటాయించిన బార్ కు ఒక దరఖాస్తు మాత్రమే దాఖలు అయినది కావున ఈ మూడు బార్లకు లాటరీ ద్వారా లైసెన్సుదారులను ఎంపిక చేయలేదు. లాటరీ ద్వారా ఎంపిక అయిన బార్ లైసెన్సుదారులు ఈ రోజే వారి సంవత్సరం లైసెన్సు ఫీజులో ఆరవ వంతు లైసెన్సు ఫీజు రూపంలో చెల్లించాలి. అలా చెల్లించలేకున్నా, బార్ నడుపుకోవడానికి ఎంపిక అయిన దరఖాస్తుదారుడు సుముఖత చూపకున్న రిజర్వు-1, రిజర్వు-2, అని రిజర్వులో ఇద్దరు



వ్యక్తులు ఉండేలా లాటరీ ద్వారా వారికి కూడా ఎంపిక చేసి ఉన్నారు. కావున తదుపరి వారికి కేటాయించడం జరుగుతుంది అని ఒక ప్రకటనలో నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి యస్. రవికుమార్ తెలియచేశారు.నందికొట్కూరు మున్సిపాలిటీకి రెండు దరఖాస్తులు, డోన్ గీతకులాలు బార్ కు ఒక దరఖాస్తు మాత్రమే చేసుకున్నారు వారికి ప్రభుత్వ నిభందల మేరకు వారు చెల్లించిన దరఖాస్తు రుసుము రూ.5 లక్షల తిరిగిఇవ్వడంతో పాటు, ప్రభుత్వ అనుమతి మేరకు మరొకసారి నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్టు ఉమ్మడి కర్నూలు జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. హనుమంత రావు తెలియచేశారు.

# మార్కెట్ గేట్లలో దోపిడీ రాజ్యం

## మున్సిపాల్టీ నష్టపోయింది.- ముగ్గురు లాభపడ్డారు..!

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:**




నంద్యాల మున్సిపల్ పరిధిలో మార్కెట్ గేట్లను బహిరంగ వేలం వేయకుండా మున్సిపల్ అధికారులు నేరుగా వసూళ్లు చేస్తూ, అధికార పార్టీ ప్రతిపక్ష నాయకులతో ముగ్గురూ చేతులు కలిపి ప్రభుత్వ ఆదాయాన్ని దోచుకుంటున్నారని సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, సహాయ కార్యదర్శులు భూమిని శ్రీనివాసులు, జి.లక్ష్మీదేవి ఆరోపించారు.వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం నంద్యాలలో మార్కెట్ గేట్లకు 5 నెలలుగా వేలం జరగకపోవడం వల్ల మున్సిపాల్టీకి రావలసిన ఆదాయం భారిగా కోల్పోయిందన్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం రూ.80 లక్షలకుపైగా వచ్చే భారీ ఆదాయం అధికారులు %-% రాజకీయ నాయకుల దోపిడీ బారిన పడిందని వారు విమర్శించారు.అధికారుల అవినీతికి తోడుగా అధికార%-%ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా లాభాలు పంచుకుంటుండటంతో మున్సిపాల్టీ అభివృద్ధి పూర్తిగా దెబ్బతింటోందని సిపిఐ నాయకులు మండిపడ్డారు. పలు పనులు కూడా ఈ కలయిక కారణంగా నాసిరకం స్థాయిలో జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ అవినీతి, దోపిడీపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.

# నంద్యాలలో గణేష్ నిమజ్జణం కోసం సకల ఏర్పాట్లు పూర్తి..!

## కులమతాలకు అతీతంగా శాంతియుతంగా నిమజ్జనం చేస్తూ గణనాధుడిని సాగ నంపుదాం. -ఎన్ ఎండి. ఫిరోజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:**
నంద్యాల పట్టణంలోని చిన్న చెరువుకట్ట వినాయక ఘాట్ వద్ద నిమజ్జనం కోసం జరుగుతున్న ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా గణేష్ నిమజ్జన కేంద్ర సమితి నాయకులు, వివిధ శాఖల అధికారులతో నిమజ్జన ఏర్పాట్ల గురించి ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎండి. ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వాడ వాడలా మండపాలు ఏర్పాటు చేసి ఐదు రోజులపాటు గణనాథుడికి నంద్యాలలో విశేష పూజలు చేయడం జరిగిందన్నారు.గణేష్ నిమజ్జనం కోసం రాష్ట్ర మంత్రి నంద్యాల శాసనసభ్యులు ఎన్ ఎండి. ఫరూక్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిమజ్జనం సందర్భంగా భక్తులకు



ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.నంద్యాలలో ఎటువంటి అవంచానియా సంఘటనలు జరగకుండా కూల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా అంగరంగా వైభవంగా నిమజ్జనం



చేస్తూ గణనాధుడిని సాగ నంపుదామని నంద్యాల ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో వినాయక ఘాట్ ను అభివృద్ధి చేసి తీరుతామని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో నంద్యాల గణేష్ కేంద్ర మహోత్సవ సమితి నాయకులు, వాలంటీర్లు,మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ ఔన్నత్యాన్ని చాటేవి పండుగలు.

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.

**ఆంధ్ర ప్రగతి తుగ్గలి ఆగస్టు 30:**
సామాజిక స్పృహను పెంచి, నూతన ఉత్సాహాన్ని కలిగించే శక్తి పండుగలకు ఉందని, కులమతాలకతీతంగా ఏకంచేసేశక్తి పండుగలకు ఉన్నదని, అందుకే మనకు ఇన్ని పండుగలు, పర్వదినాలు వచ్చాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి. రంగమ్మ, మాజీ మండలాధ్యక్షులు కొమ్ము వెంకటేశ్వర్లు, ధర్మ ప్రచారమండలి సభ్యులు ఎ. కోదండరాం,జి.దుర్గాప్రసాద్, అర్చకులు వీరయ్య, భజన మండలి సభ్యులు వెంకటపతి, జయన్న, కొమ్మెరి జయరాములు, రాగల సుబ్బన్న, నడిపి వెంకటేశ్, డీలర్ శ్రీనివాసులు, పి. నాగేశ్, వి. హరి, అంజనప్పతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం.

## సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 30:** ఆగష్టు 30 న మన భారత స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి తల్లాప్రగడ విశ్వసుందరమ్మ వర్ధంతి సందర్భంగా..
డోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మన భారత స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి తల్లాప్రగడ విశ్వసుందరమ్మ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను



,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.తల్లాప్రగడ విశ్వసుందరమ్మ 1899 మార్చి 6 జన్మించారు. ఈమె 1930లో ఉప్పు సత్యాగ్రహంలో చురుకుగా పాల్గొని జైలుకి వెళ్ళి 6 నెలలు శిక్షను అనుభవించారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.తల్లాప్రగడ విశ్వసుందరమ్మ 1949 ఆగష్టు 30స్వర్గస్తులైనారు. ఇటువంటి స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లవేళల స్మరించుకుంటూ దేశంలోని విద్యార్థులందరూ సమాజసేవ లో భాగస్వాములై దేశానికి సేవ చేయాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# సెప్టెంబర్ 1 నుండి 14 వ తేదీ వరకు కళారాధన సాంస్కృతిక పోటీలు.

## పాఠశాల విద్యార్థులకుమాతృభూమికి కళార్చన పోటీలు.

## 14వ తేదీ ముగింపు ఉత్సవం ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్లో.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:** నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక ,సంస్కృతి కమీషన్ (సాంస్కృతిక శాఖ) సహకారంతో,దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రతి ఏటా పాఠశాల విద్యార్థులకు నిర్వహించే మాతృభూమికి కళార్చన సాంస్కృతిక పోటీలు సెప్టెంబరు 1వ తేదీ నుండి 14 వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గత 24 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో 75 విభాగాలలో, సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీలలో చిత్రపట విశ్లేషణ,లఘు చలనచిత్ర విశ్లేషణ, కవితా రచన,లేఖా రచన,కవితా గానం, పద్య పఠనం,సంస్కృత శ్లోకాల పఠనం, ఆంగ్ల రైమ్స్, కథ చెప్పడం, తెలుగు,హిందీ, ఆంగ్ల భాషలలో వ్యాసరచన మరియు వక్తృత్వం పోటీలు,చిత్రలేఖనం, క్విజ్, శాస్త్రీయ, జానపద, ఆధునిక నృత్య పోటీలు,పాటల పోటీలు,వాద్య సంగీతం,దేశభక్తి బృంద నృత్యాలు



కళారాధన నిర్వహిస్తున్న మాతృభూమికి కళార్చన పోటీల వివరాలు తెలియజేస్తున్న అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ



వివరాలు తెలియజేస్తున్న అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్.

,ఏకపాత్రాభినయం, మూఖాభినయం,వేషధారణ, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, లఘు నాటికలు, తెలుగు, హిందీ ,ఆంగ్ల భాషలలో చక్కటి చేతి వ్రాత పోటీలు నిర్వహించి సెప్టెంబర్ 14 సాయంత్రం జరిగే ఉత్సవంలో బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందని ఈ పోటీలు విద్యార్థుల మానసిక వికాసానికి, వారిలో సామాజిక చైతన్యం కలిగించడానికి దోహదం చేస్తాయని అన్నారు. దేశభక్తి భావాలను పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించే ఈ పోటీలలో అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు.పోటీల వివరాల పుస్తకాన్ని బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న కళారాధన కార్యాలయంలో ఇవ్వడం జరుగుతుంది. పోటీలో పాల్గొనేవారు పేర్లు కూడా అక్కడే నమోదు చేయించుకోవలసి ఉంటుంది.

ఇతర వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు: 8142962974,6300715927,7989627760 లలో సంప్రదించాలని కోరారు.

కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదన్ రావు ,డాక్టర్ రవి కృష్ణ ల తో పాటు నిర్వాహక కార్యదర్సులు రవి ప్రకాష్, శ్రీకాంత్, రంగనాథ్, అన్నెం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పక్కనబెట్టి

# పార్టీ కార్యాలయాలపై ఘర్షణ.

## అర్ధాంతరంగా ముగిసిన కౌన్సిల్ సమావేశం. టిడిపి- వైసీపీ కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వివాదం.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:** ప్రజా సమస్యలపై చర్చ జరగాల్సిన నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం, పార్టీ కార్యాలయాల అంశంపై అధికార%-%విపక్ష కౌన్సిలర్లు తలపడటంతో అర్ధాంతరంగా ముగిసింది.

నంద్యాల మున్సిపల్ సాధారణ సమావేశం శనివారం ఉద్రిక్తంగా సాగింది. మూలసాగరం గ్రామ సర్వే నంబర్లు 415/12, 415/13లో టిడిపి పార్టీ కార్యాలయం కోసం 1 ఎకరా 57 సెంట్ల భూమి కేటాయింపు తీర్మానం చదివి వినిపించగానే వైసీపీ కౌన్సిలర్లు తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. దీనికి ప్రతిగా టిడిపి కౌన్సిలర్లు పోడియం ముందు చేరి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

ఇరుపక్షాల మధ్య ఘర్షణాత్మక వాదోపవాదాలు జరిగి సభ వాతావరణం గందరగోళానికి గురైంది. దీంతో చైర్‌పర్సన్ మాబున్నిసా బెల్ కొట్టి సమావేశాన్ని అర్ధాంతరంగా ముగించారు.

ప్లానింగ్ అప్రూవల్ లేకపోవడంతో వైసీపీ కార్యాలయ పనులు ఆపివేశామని కమిషనర్ బండి శేషన్న స్పష్టం చేశారు. ఈ సమావేశంలో 13 అంశాల అజెండా ఉండగా 12 అంశాలకు ఏకగ్రీవ ఆమోదం లభించింది.ఈ సమావేశంలో కౌన్సిలర్లు. కోఆప్షన్ సభ్యులు. కమిషనర్ బండి శేషన్న తో పాటు ఎంఐ గురప్పయాదవ్, డీఈలు, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహమూర్తి, రెజ్వాన, ఆర్వో వెంకటరెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ మురళీధర్. లక్ష్మినారాయణ , ఏఈలు తదితరులు ఉన్నారు .

# ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న

# ఉద్యోగులకు వేతనాలు పెంచి పని భద్రత కల్పించాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:** రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు గత 15 వారాలుగా బకాయిలను విడుదల చేయకపోవడంతో అర్ధాకలి తో అలమటిస్తున్నారని,ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర స్థాయి ఉద్యోగులకు వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు సకాలంలో డబ్బులు చెల్లిస్తామని, ఏ ఒక్కరూ అర్ధాకలితో అలవటించకూడదని, ఊకదంపుడు ఉపన్యాసాలు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధి కూలీల బాధలను అర్థం చేసుకొని వారు చేసిన పనికి డబ్బులు ఇప్పిచ్చేలా చొరవ చూపాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ ఒక ప్రకటనలో కోరారు. స్థానిక సాయి బాబా నగర వద్ద ఉన్న సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ఆవుల శేఖర్. మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వామపక్షాల పోరాటంతో సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి




నిర్వీర్యం చేయాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని,కేంద్ర బడ్జెట్లో 4,60,000 కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉండగా, కేవలం 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని, ఉపాధికి నిధులు ఏటేటా బడ్జెట్లో తగ్గించుకుంటూ ఇది చాలా దుర్మార్గమని అన్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కూలీలతో ఆందోళనలు చేసినప్పటికీ, రాష్ట్రంలో ఉన్న కూటం ప్రభుత్వ స్పందించకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. అలాగే కూలీలకు రెండు పూటల పని చేయాలని కూలీలపై ఒత్తిడి చేస్తున్నారని, రెండు పూటల పని విదానాన్ని రద్దు చేసి, ఉపాధి కూలీల వేతనాలు 15 వారాల వేతనాలు పెండింగ్లో ఉన్న కూలీల వేతనాలు కూలీల అకౌంట్లో వేసి వంద రోజులు పని రోజులు పని దినాలు అయిపోయిన వారికి వెంటనే పని దినాలు పెంచి, పనిముట్లు ఇవ్వాలని, ఉపాధి కూలీలకు రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, ఉపాధి కూలీలు పనిచేసే ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధి హామీ చట్టం పేద ప్రజానీకానికి ఒక వరం లాంటిదన్నారు. ఆ చట్టం స్ఫూర్తిని దెబ్బతీయవొద్దని కోరారు. కావున ఇలాంటి చట్టాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గత ఎన్నికల ముందు యాత్రలో భాగంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉపాధి కార్మికులకు నేను అండగా ఉంటానని చెప్పిన మాట అమలు చేయలేకపోవడం విచారకరమని అలాగే ఉపాధి హామీ చట్టం ఏర్పడిన నుంచి పనిచేస్తున్న క్షేత్రస్థాయి ఉద్యోగులు నాటి నుండి నేటి వరకు ఒకటే వేతనంతో పనిచేస్తున్నారని, వారికి వేతనాలను పెంచాలని ఆలోచన ప్రభుత్వాలకు రాకపోవడం శోచనీయమన్నారు. ఉపాధి హామీలో పని చేసే క్షేత్రస్థాయి సిబ్బందికి పని భద్రత కూడా లేదని, విచారణ వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయి ఉద్యోగులకు వేతనాలు పెంచి పని భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే రాధాకృష్ణ ఎస్.బాబా ఫక్రుద్దీన్ లు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీలో పాలక పార్టీ ప్రజాప్రతినిధుల ప్రమేయంతో అవినీతి విచ్చలవిడిగా జరుగుతున్నదని, ఉపాధి హామీలో ఇస్తానుసారంగా రాజ్యమేలుతున్నారని ఇప్పటికీ కూలీలు చేసిన డబ్బులు వారికి చేతికి రాకపోవడంతో అనేకమంది ఉపాధి కూలీలు దిగాలు చెందుతున్నారని తక్షణమే జిల్లాలో పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించడానికి జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న బకాయిలు వెంటనే విడుదల చేయకపోతే భవిష్యత్తు ఆందోళనకు దిగుతామని తెలిపారు.

# సమాచార శాఖలో ఆంజనేయులు

# సేవలు మరువలేనివి.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు, 30:** సమాచార శాఖలో 32 సంవత్సరాల సుదీర్ఘకాలం పాటు పనిచేసిన ఫోటోగ్రాఫర్ కె.ఆంజనేయులు వారి సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ లు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని సమాచార పౌర సంబంధాల శాఖలో పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్) పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, సమాచార శాఖ డిఐపిఆర్ఓ, వారి సిబ్బంది పాల్గొని విధి నిర్వహణలో ఆంజనేయులు అందజేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...సమాచార శాఖలో ఎంతో బాధ్యతగా, నిబద్దతతో విధులు నిర్వహించి, జిల్లాకు వచ్చే ప్రముఖులు, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు విధిగా ఫోటో కవరేజ్ చేసి సక్రమంగా విధులు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరే సమయంలో చాలా మంది ఎంతో ఉత్సాహంతో చేరుతారని కానీ పదవీ విరమణ సమయంలో నిస్పృహలకు గురిఅవుతారని.. అలాకాకుండా విధుల నిర్వహణలో చివరి రోజు వరకు సక్రమంగా విధులు నిర్వహించడంతో పాటు జిల్లా ఉన్నతాధికారుల మన్నలను పొందడం జరిగిందన్నారు.సమాచార శాఖ డిఐపిఆర్ఓ సిహెచ్.పురుషోత్తం మాట్లాడుతూ....సమాచార శాఖలో పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటోగ్రాఫర్)గా 32 సంవత్సరాల పాటు ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎంతో మంది ప్రముఖులు జిల్లా పర్యటనకు విచ్చేసిన సమయంలో ఎటువంటి ఒత్తిడి గురికాకుండా చాకచక్యంగా ప్రముఖుల ఫోటోలు తీసి శాఖకు గుర్తింపు తెచ్చేలా కృషి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ఇతర కార్యక్రమాలు గానీ బాధ్యతాయుతంగా, సమయస్ఫూర్తితో ఫోటో కవరేజ్ చేసి శాఖ విస్తృత సేవలు అందజేయడం జరిగిందన్నారు.

అనంతరం జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టర్ వారు ఆంజనేయులు దంపతులకు పట్టు వస్త్రాలు, నంద్యాల జిల్లా ప్రతీకగా నిలిచే నంది విగ్రహాన్ని అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే సమాచార శాఖ డిఐపిఆర్ఓ సిబ్బంది ఆంజనేయులు దంపతులకు ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ పరిపాలనాధికారి, రెవెన్యూ శాఖ, సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నుంచి పతాక స్థాయికి

## మూడు ఉద్యోగాలు సాధించిన మద్దెల చంద్రశేఖర్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 30:** నంద్యాల మండలంలోని కానాల గ్రామానికి చెందిన మద్దెల పుల్లయ్య చిన్న వెంకటమ్మ దంపతుల కుమారుడు మద్దెల చంద్రశేఖర్, కష్టపడితే ఏదైనా సాధ్యమే అని నిరూపించాడు.తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అయినప్పటికీ, ఆయన తన కృషి, పట్టుదల, విద్యపై నిబద్ధతతో ముందుకు సాగి డీఎస్సీలో ముచ్చటకరమైన విజయం సాధించాడు.



1)ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎస్సే. ఇంగ్లీష్‌లో 7వ ర్యాంకు
2)జోన్-4లో పిజిటి. ఇంగ్లీష్‌లో 18వ ర్యాంకు
3)జోన్-4లో టీజీటీ ఇంగ్లీష్‌లో 20వ ర్యాంకు

అలా ఒకే సారి మూడు ఉద్యోగాలకు ఎంపికై అరుదైన విజయాన్ని అందుకున్నాడు.తన విజయానికి కుటుంబ సభ్యులు, స్నేహితుల ప్రోత్సాహమే తోడైందని చంద్రశేఖర్ తెలిపాడు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య శాఖ అధికారి.



**ఆంధ్ర ప్రగతి దొర్నిపాడు ఆగస్టు 30:** నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా ఆర్ వెంకటరమణ పెద్ద ఎమ్మనూర్ మరియు దొర్నిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికముగా తనిఖీ చేయడమైనది. మరియు ఈ తనిఖీ లో భాగముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రా ల లోని ఓ పి విభాగాన్ని మరియు అక్కడ వున్నటువంటి రోగులకు,వారికి అందె సేవలు మరియు చికిత్సలు,మందులు, వారి పట్ల వైద్యాధికారి మరియు వైద్య ఆరోగ్యసిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు మరియు ఓ పి విభాగములోని రికార్డులను మరియు రిపోర్టులను తనిఖీ చేయడమైనది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రములలో జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ఐ ఈ సి మెటీరియల్ ప్రదర్శన ను అవగాహన కొరకు ప్రజలకు మరియు రోగులకు అందుబాటులో ఉండే విధముగా ప్రదర్శించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. కాన్పు వార్డును పరిశీలించి కాన్పు కొరకు వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీ ని వీలైనంత వరకు నార్మల్ కాన్పు అయ్యే విధముగా జాగ్రత్త వహించవలేనని మరియు మాతాశిశు సంరక్షణ చర్యలు తీసుకోవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. బాలింత స్త్రీ కి మరియు పుట్టిన బిడ్డకు అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టవలేనని మరియు వారికి జె ఎస్ వై, జే ఎస్ ఎస్ కె కార్యక్రమాల క్రింద రావలసిన రాయితీలు సరైన సమయములో అందించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. మందుల గది ని తనిఖీ చేసి అందులో రికార్డులను పరిశీలించడం జరిగినది మరియు ల్యాబ్ ను, వ్యాధినిరోధక టీకాల గదిని తనిఖీ చేయడమైనది. మరియు ఎన్ సి డి %-% సిడి సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేసి మరియు సర్వే నిర్వహించడం లో నిర్లక్ష్యం వహించినచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించవలేనని లేనిచో కఠినమైనచర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్యాధికారులకు,సచివాలయ ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు ఆదేశాలు జారీచేయడమైనది.



# నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులుగా చిన్న వెంకటస్వామికి అవకాశం ఇవ్వాలి.

**-ఉమ్మడి జిల్లాలలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేసిన దళితులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి.**

**-టిడిపి నమ్ముకొని దశాబ్దాలుగా పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలను, దళిత నాయకులను పార్టీ గుర్తించాలి.**

**-జిల్లా అధ్యక్ష పదవితోపాటు నామినేటెడ్ పదవులకు దళితులు అర్హుల కాదా..?**

**-నంద్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్.**



పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్..

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్ట్ 30:**
నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నందికొట్కూరు నియోజకవర్గానికి చెందిన చిన్న వెంకటస్వామికి అవకాశం ఇవ్వాలని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం. లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శనివారం నంద్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయంలో నంద్యాల, నందికొట్కూర్, శ్రీశైలం, ఆళ్లగడ్డ, పాణ్యం, బనగానపల్లె డోన్ నియోజకవర్గాలకు చెందిన ఎమ్మార్పీఎస్(దళిత నాయకులు) నాయకులతో కలిసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుత టిడిపి కూటమి ఏర్పాటులో దళిత పాత్ర కీలకమన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు ఎందరో దళితులు కష్టాలు, నష్టాలు, బాధలు, అవమానాలు ఎదుర్కొన్నప్పటికీ తమ నమ్ముకున్న తెలుగుదేశం పార్టీని వీడలేదన్న విషయాన్ని పార్టీ అధిష్టానం గుర్తించాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని కొందరు అగ్రకులాలకు చెందిన రాజకీయ నాయకులు తమ వ్యాపారాలు, రాజకీయ పలుకుబడి కోసం పార్టీలు మారినప్పటికీ దళితులు మాత్రం టిడిపిని వీడలేదన్నారు. తెలుగుదేశం పార్టీకి ఇంత నమ్మకమైన దళితులు నామినేటెడ్ పదవులకు, జిల్లా అధ్యక్ష పదవులకు అర్హులు కదా అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కోరుతున్నామన్నారు. తమ అవసరాల కోసం పార్టీలు మారే వారిని నమ్ముతున్న ముఖ్యమంత్రి దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం చేయాలని దళితమైన మేము వేడుకుంటున్నామన్నారు. ప్రస్తుతం నంద్యాల జిల్లాలోని నందికొట్కూరు నియోజకవర్గంలో చిన్న వెంకటస్వామి, శ్రీశైలం నియోజకవర్గం లో లక్ష్మణ్, నంద్యాల నియోజకవర్గంలో మద్దికేర కైలాస్ గత కొన్ని సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ నమ్ముకుని పనిచేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని ప్రతిసారి దళితులమైన మేము ఎన్నో అవమానాలు, మాకు ఉన్న కొద్దిపాటి ఆస్తులు అమ్ముకొని పార్టీ బలోపేతానికి కృషి చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేసిన కొందరు దళితులను గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లాలోని అన్ని నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇన్చార్జిలు, తదితర, దళిత నాయకులు, ఇతరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తా

**నిత్యం ముళ్ల ప్రయాణం నాది**

**ఎన్నో సమ్మెట దెబ్బలు తిన్న రాజకీయం**

**హత్య బెదరింపు వ్యవహారంపై శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలు**



నెల్లూరు,**ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి**
నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేని చంపేస్తే డబ్బే డబ్బు అంటూ రౌడీ షీటర్ల సంభాషణకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.. దీనిపై సోషల్ మీడియా వేదికగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. ప్రజల కోసం ప్రాణాలు అర్పించే ఉక్కు సంకల్పం నాది.. నా రాజకీయ జీవితం పూల పాన్పు కాదు.. నిత్యం ముళ్ళ మీద ప్రయాణం.. ఎన్నో సమ్మెట దెబ్బలు ఓర్చుకున్న ఈ గుండె తాటాకు చప్పుళ్ళకు బెదరదు.. ప్రజా సేవలో వెనక్కు తగ్గదు.. అంటూ వ్యాఖ్య చేశారు.. ఇక, ఈ వ్యవహారంపై మీడియాతో మాట్లాడిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.. ప్రశాంతమైన నెల్లూరులో కొంతమంది రౌడీ షీటర్లు అరాచకాలు చేస్తున్నారు అని దుయ్యబట్టారు.. జులై 1న రౌడీ షీటర్లు కూర్చుని నన్ను చంపాలని మాట్లాడుకున్నారు.. మూడు రోజుల ముందు పోలీసులకు వస్తే.. ఎందుకు నాకు సమాచారం ఇవ్వలేదు..? అని నిలదీశారు.. అసలు, నన్ను చంపితే డబ్బు ఎవరు ఇస్తారనేది పోలీసుల విచారణలో తెలియాలన్నారు.. రాజ్యాధికారం కోసం సొంత ఇంట్లో కుటుంబ సభ్యులను చంపే సంప్రదాయం మా ఇంట్లో లేదని వ్యాఖ్యానించారు. రౌడీ షీటర్లు నా తమ్ముడు గిరిధర్ రెడ్డి అనుచరులు అని ఓ మీడియా రాసిందని మండిపడ్డారు.. విద్యార్ధి దశలోనే ఎన్నో పోరాటాలు చేశాను. రౌడీలకు, గుండాలకు భయపడనన్న ఆయన.. వైఎస్ జగన్ ని ధిక్కరించి వీధుల్లోకి వచ్చి పోరాటం చేశాను.. 16 నెలలు అధికారాన్ని వదులుకుని టీ-డీపీలో చేరాను. వైస్సార్సీపీకి సవాల్ విసిరుతున్నా.. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా.. వెనకడుగు వేసిదేలన్నారు.. అసలు, నన్ను చంపితే కోట్లు- రూపాయల డబ్బులు ఇస్తామని ఎవరు చెప్పారో పోలీసులు తేల్చాలని డిమాండ్ చేశారు. ఇలాంటి బెదిరింపులకు భయపడను.. నన్ను హత్య చేస్తామని మాట్లాడిన గుండాలకు మా ఇంట్లో చిన్న పిల్లలు కూడా భయపడరు.. నా చివరి శ్వాస, ఓపిక, ఊపిరి ఉన్నంత వరకు ప్రజా జీవితంలోనే ఉంటాను అని ప్రకటించారు కోటంరెడ్డి..
వైసీపీతో నాకు తీవ్రంగా విబేధాలు ఉన్నాయి.. వాళ్ల సోషల్ మీడియా నా మీద విషం చిమ్ముతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చి 14 నెలలు అవుతుంటే.. ఒక్కరికి కూడా నేను నష్టం కల్గించలేదన్న ఆయన.. అసలు, వైస్సార్సీపీ నేతలు నన్ను ఎందుకు గెలుకుతున్నారు..? అని ఫైర్ అయ్యారు.. గత ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి నా గన్‌మెన్‌లను తొలగించారని గుర్తుచేశారు. పోలీసులు ఎక్కడా వైఫల్యం చెందలేదు.. రౌడీయిజంపై ఉక్కుపాదం మోపుతున్నారని పేర్కొన్నారు.. పోలీసులు కఠినంగా వ్యవహరించడం వల్లే నిందితులు జైల్లులో ఉన్నారని తెలిపారు.. ఇక, వీడియోలో మాట్లాడిన ఒకరిద్దరు వ్యక్తులు నాకు తెలుసని పేర్కొన్నారు.. నా హత్యకు ఇచ్చిన సుపారీ ఎంత అనేది పోలీసులే తేల్చాలన్నారు.

# రుషికొండ...వైసీపీకి గుది బండ !

**ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి**
ఏమనుకుని చేశారో, ఏమి ఆశించి చేశారో లేక ఏ విధంగా అంచనాలు వేసుకున్నారో తెలియదు కానీ విశాఖలోని రుషికొండ మాత్రం వైసీపీకి రాజకీయంగా గుదిబండగా మారిపోయింది. ఏమనుకుని చేశారో, ఏమి ఆశించి చేశారో లేక ఏ విధంగా అంచనాలు వేసుకున్నారో తెలియదు కానీ విశాఖలోని రుషికొండ మాత్రం వైసీపీకి రాజకీయంగా గుదిబండగా మారిపోయింది. కక్కలేక మింగలేక అన్నట్లుగా పరిస్థితి తయారు అయింది. అధికారంలో ఉన్నపుడు ఏమి చేసినా చెల్లుతుంది అన్న ఆలోచనతో చేశారో ఏమో తెలియదు కానీ ఇపుడు దానికి భారీగానే రాజకీయ మూల్యం చెల్లించుకుంటోంది వైసీపీ అని అంటున్నారు. రుషికొండని టచ్ చేసి వైసీపీ ఇపుడు ఆపోసోపాలు పడుతోంది అని అంటున్నారు. టీడీపీలో లోకేశ్ మార్కు మార్పులు ఎందుకు సైలెంట్ గా : నిజానికి ఏ ప్రభుత్వం అయినా ఒక అద్భుత కట్టడం నిర్మించాలనుకున్నపుడు విపరీతంగా ప్రచారం చేసుకుంటుంది. ఆ క్రెడిట్ తమకు దక్కేలా చూసుకుంటుంది. విశాఖలో రుషికొండ మీద పాత పర్యాటక భవనాలు తీసేసి కొత్తవి నిర్మించాలని అనుకున్నపుడు వాటి గురించి మంత్రులు కానీ కీలక నాయకులు కానీ ఎందుకు సవివరంగా చెప్పలేకపోయారు అన్న చర్చ నాటికీ నేటికీ ఉంది సైలెంట్ గానే మొత్తం రుషికొండ నిర్మాణం పనులు కానిచ్చేశారు. అక్కడ ఏమి జరుగుతోంది అన్నది బయట ప్రపంచానికి తెలియచేయాలని కూడా కనీస మాత్రంగా అనుకోలేదు



అంటారు. ఆంక్షలతో పెరిగిన అనుమానాలు : ఇక రుషికొండ అంటే విశాఖ నడిబొడ్డున ఉన్న బ్రహ్మాండమైన పర్యాటక క్షేత్రం. అక్కడికి నిత్యం ఎంతో మంది పర్యాటకులు వస్తూంటారు గతంలో హరితా రిసార్ట్స్ ఉండేవి. అలా దానికి కోట్లాది రూపాయలు ఆదాయం వచ్చేది. అయితే 2021 లో పాత భవనాలు కూల్చడంతో వివాదం మొదలు అయింది. ఎందుకు కూలుస్తున్నారు అని విపక్షాలు నిలదీశాయి. అక్కడ ఏమి జరుగుతుందో తాము చూస్తామని కూడా డిమాండ్ చేశాయి. అయితే విపక్షాలకు చూసేందుకు సైతం అనుమతులు ఇవ్వలేదు. ఎన్నో ఆంక్షలు పెట్టారు. దాంతోనే మరింతగా అనుమానాలు అందరిలో పెరిగిపోయాయి. చంద్రబాబు పవన్ ఇలా అనేక మంది నాయకులు రుషికొండ మీద ఏమి జరుగుతుంది అన్నది చూడాలని అనుకున్నారు. కానీ వెళ్ళనీయని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక రుషికొండ ప్రాంతం అంతా ప్రభుత్వానిదే. పర్యాటక శాఖకు సంబంధించినది. అయితే అక్కడ నిర్మిస్తున్న భవనాలు కూడా ప్రభుత్వానికే చెందుతాయి కదా. కానీ దానికి జగన్ ప్యాలెస్ అని విపక్షాలు అన్నపుడు అయినా కాదు అవి ప్రభుత్వ భవనాలు అని చెప్పలేకపోయారు. అంతే కాదు అవి దేని కోసం నిర్మిస్తున్నామో కూడా విడమరచి చెప్పలేకపోయారు. మరి ఎందుకు ఇంత రహస్యం పాటించారో కూడా ఎవరికీ అర్థం కాలేదు. దాంతో రుషికొండకు గుండు కొట్టిస్తున్నారు అన్న విపక్షాల ప్రచారం జనంలోకి పెద్ద ఎత్తున వెళ్ళిపోయింది. అది కూడా ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణం అయింది అంటారు. భవనాలు ఓకే కానీ : ఇక చూస్తే రుషికొండ మీద ఏకంగా 450 కోట్ల పైన రూపాయలతో వెచ్చింది నిర్మించిన భవనాలు ఐకానిక్ బ్రాండ్ గా వైసీపీ నేతలు ఇపుడు పెదవి విప్పి చెబుతున్నారు పైగా అవి ప్రభుత్వ భవనాలు అని కూడా అంటున్నారు. మరి వాటి గురించి గతంలో ఎందుకు గట్టిగా చెప్పలేకపోయారు అన్న ప్రశ్నలకు మాత్రం జవాబు లేదు. అలా వైసీపీ ఆనాడు నోరు నొక్కుకుని కూర్చోవడం వల్ల ఈ రోజు దాని క్రెడిట్ పక్కన పెడితే డెబిట్ ని పూర్తిగా మోయాల్సి వస్తోంది అని అంటున్నారు.

## పాత్రికేయ గణపతిని దర్శించిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య



**కర్నూలు ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి** కలెక్టరేట్ ప్రాంగణంలోని సమాచార శాఖ మీడియా పాయింట్ నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు నిర్వహిస్తున్నటువంటి శేష నాగ గణపతిని కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జెసి నవ్య మాట్లాడుతూ పాత్రికేయులు సమాచారాల సేకరణతో పాటు ఆధ్యాత్మికంగా గణనాథుని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు అలాగే పర్యావరణ హితాన్ని కోరుతూ మట్టి వినాయకుడిని స్థాపించి సమాజానికి మట్టి వినాయకుల ప్రాముఖ్యతను తెలియజేయడం అభినందనీయమన్నారు ఇలాగే ప్రతి సంవత్సరం ప్రజా సేవతో పాటు ఆధ్యాత్మిక సేవ చేస్తూ విలేకరుల ఐకమత్యాన్ని చాటి చెప్పాలని ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ కలగాలని కోరారు ఈ కార్యక్రమంలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మంజునాథ్ శ్రీనివాసులు,విద్యాసాగర్ రామకృష్ణ, ప్రసాద్, ఆసిఫ్, శ్రీనాథ్ అవినాష్ కిషోర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

## గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**-జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి**గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం కర్నూలు సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతిని జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆరోగ్యంగా,ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని కోరారు.అదే విధంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు కలెక్టర్ గారికి సన్మానం చేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ,పాత్రికేయ ఉత్సవ సమితి నాయకులు మంజునాథ్ యాదవ్, రామకృష్ణ,వెంకట సుబ్బయ్య,శ్రీనివాసులు, శ్రీనాథ్ రెడ్డి,అవినాష్ శెట్టి, గంగాధర్,ఇస్మాయిల్, ఆసిఫ్,రాఘవేంద్ర, మధు,పరమేష్,తదితరులు పాల్గొన్నారు.



## కళాకారులకు అండగా టీజీవి కళాక్షేత్రం

**-మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**




**కర్నూలు ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి** కళలను ప్రదర్శించే ప్రతి కళాకారుడికి టీజీవి కళాక్షేత్రం అండగా ఉంటుందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. తెలుగు భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా, 24 గంటల పాటు ఏకధాటిగా సాగే ఏకపాత్రాభినయ పోటీలను ఆయన ఈరోజు టీజీవి కళాక్షేత్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్విరామ ఏకపాత్రుల పోటీలు ఏకధాటిగా 24 గంటలు నిర్వహించటం తెలుగు రంగస్థల చరిత్రలో టీజీవి కళాక్షేత్రం పేరు నిలిచిపోతుందని అన్నారు. ఇంతవరకు ఎక్కడ జరగని, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కానున్న పోటీలను మన కళాక్షేత్రంలో నిర్వహించడం ఎంతో అభినందనీయమని టీజీ వెంకటేష్ అన్నారు. రోజురోజుకు ప్రాచీన కళల పట్ల ఆదరణ తగ్గుతుందని దీన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కళల ప్రదర్శనకు అవసరమైన అన్ని హంగులతో టీజీవి కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దామని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు విద్యార్థి దశనుండే కలల పట్ల ఆసక్తి పెంచుకునేలా పాఠశాలల యాజమాన్యాలు కృషి చేయాలని టీజీ వెంకటేష్ కోరారు. కళాక్షేత్రం అభివృద్ధి చెందినప్పటినుంచి ఎన్నో అవార్డులు వస్తున్నాయని, ఇప్పుడు సరి కొత్తగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డు సాధించేందుకు కృషి చేస్తున్న ప్రతి కళాకారుడు అభినందనీయులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వ్యక్తి బీవి రెడ్డి, మాంటిసోరి విద్యాసంస్థల అధినేత కేవీఎన్ రాజశేఖర్, రవీంద్ర విద్యా సంస్థల అధినేత జి పుల్లయ్య, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చైర్మన్ వెంకటాచారి, టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట!

**ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి**

ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో,జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువులును గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవిం చాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుద్రప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్,



జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది.

రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు- పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్ధరించాలి. అలాగే జనాభా నియంత్రణ కూడా జరగాలి. ఇదంతా పెరుగుతున్న జనాభా వల్ల కూడా జరుగుతోంది. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడని గుర్తించి కఠిన నివారణ చర్యలకు పూనుకోవాలి. అప్పుడే ఈ విధ్వంసం కొంతయినా ఆపగలం.

# జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి లెఫ్ట్ మద్దతు

## ఆయన గెలుపు అవసరముందని వెల్లడి -ఐదు వామపక్షాల విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,ఆగస్టు 30 (గుడివాడ మెయిల్):**


ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో పోటీ చేస్తున్న జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని వామపక్షాలు పూర్తిగా బలపరిచాయి. ఆయనను తాము పూర్తిగా బలపరుస్తున్నామని సిపిఐ(ఎం), సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ (ఆర్‌ఎస్‌పి), అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ (ఎఐఎఫ్‌బి) తెలిపాయి. అన్నింటికన్నా జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని చేసిన ప్రమాణాన్ని గుర్తు చేసుకుని, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఓటు- వేయాల్సిందిగా ఐదు వామపక్షాల నేతలు ఉప రాష్ట్రపతిని ఎన్నుకునే పార్లమెంట్ సభ్యులను కోరారు. ఈ మేరకు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్‌ఎస్‌పి ప్రధాన కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఎఐఎఫ్‌బి ప్రధాన కార్యదర్శి జి.దేవరాజన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ప్రముఖ న్యాయ నిపుణుడు, భారత రాజ్యాంగం కీలక విలువలైన ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం పట్ల ఆయనకు గల అచంచలమైన నిబద్ధతకుగానూ ప్రజల్లో గౌరవాభిమానాలు మెండుగా వున్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నిక అంటే కేవలం గణాంకాలు కాదు, భవిష్యత్ భారతం గురించి ప్రాథమికంగా రెండు భిన్నమైన



అభిప్రాయ ధోరణుల మధ్య గల పోటీని ఇది ప్రతిబింబిస్తోంది. సెక్యులరిజాన్ని పరిరక్షిస్తూ రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మన దేశం కొనసాగించాలా లేక హిందూత్వ నియంతృత్వ దేశం స్థాయికి దిగజారిపోవాలా అనేది తేల్చుకోవాల్సి వుంది. ఒక పక్క మన సమకాలీన సంస్కృతిని పరిరక్షించేందుకు చేస్తున్న పోరాటం. మరోపక్క ఉప రాష్ట్రపతి, ఎన్నికల కమిషన్, గవర్నర్లు, తదితర రాజ్యాంగ పదవులను దుర్వినియోగం చేయడం ద్వారా నియంతృత్వాన్ని అమలుచేసేందుకు, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి నేతృత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం సాగిస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు చేస్తున్న పోరాటం ఇదని వామపక్షాలు ఆ ప్రకటనలో పేర్కొన్నాయి. అందువల్ల అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలే మిన్నగా భావించి ఈ ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని వామపక్షాల నేతలు ఆ ప్రకటనలో కోరారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాల్సిం దిగా కోరుతూ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలందరికీ లేఖలు రాయనున్నట్లు- జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉప రాష్ట్రపతిగా పనిచేసే అవకాశం కల్పిస్తే, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముంబయిలో జరిగిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇండియా బ్లాక్ కూటమికి వెలుపల గల వ్యక్తులు కూడా తనకు మద్దతునిచ్చేందుకు ముందుకు రావడం పట్ల కృతజ్ఞుడినని ఆయన చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ, దేశ భవిష్యత్ కోసమే తనకు ఇండియా బ్లాక్ మద్దతిస్తున్నట్లు- తెలిపారు. అంతకుముందు ఆయన శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే, ఎన్‌సిపి (ఎస్‌పి) అధ్యక్షుడు శరద్ పవార్‌లను కలిశారు. సెప్టెంబరు 9న జరగనున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇరు పార్టీలు తనకు మద్దతి వ్వాలని కోరారు. ఈ భేటీ-లో మహారాష్ట్ర పిసిసి అధ్యక్షులు హర్షవర్ధన్, ముంబయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్ష గైక్వాడ్, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, పలువురు ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తనకు అనుకూలంగా శివసేన, ఎన్‌సిపి ఎంపిలు ఓటు- వేసేలా సహకరించాలని సుదర్శన్ రెడ్డి కోరారు.

# ఎమ్మెల్యే పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న మాజీ ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

**న్యూఢిల్లీ,ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి**



భారత మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, రాజస్థాన్ మాజీ శాసనసభ్యుడిగా తనకు రావాల్సిన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. దేశంలోని రెండో అత్యున్నత పదవిని అలంకరించిన ఆయన, ఇప్పుడు ఎమ్మెల్యే పెన్షన్ కోసం దరఖాస్తు చేయడం ఆసక్తికరంగా మారింది. ఆయన అప్లికేషన్‌ను రాజస్థాన్ అసెంబ్లీ సెక్రటేరియట్ పరిశీలనకు స్వీకరించింది.ఈ విషయాన్ని రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్ వాసుదేవ్ దేవనాని ధ్రువీకరించారు. ధన్‌ఖడ్ నుంచి దరఖాస్తు అందిందని, నిబంధనల ప్రకారం అవసరమైన ప్రక్రియను ప్రారంభించామని ఆయన తెలిపారు. లాంఛనాలు పూర్తయిన తర్వాత ఆయనకు పెన్షన్ మంజూరు అవుతుందని వివరించారు.

**ఎంత పెన్షన్ రానుంది?**

రాజస్థాన్ నిబంధనల ప్రకారం, మాజీ ఎమ్మెల్యేలకు నెలకు రూ. 35,000 పెన్షన్ లభిస్తుంది. అయితే, 70 ఏళ్లు దాటిన వారికి 20 శాతం, 80 ఏళ్లు దాటిన వారికి 30 శాతం అదనంగా ఇస్తారు. ప్రస్తుతం 74 ఏళ్ల వయసున్న జగదీప్ ధన్‌ఖడ్‌కు 20 శాతం అదనపు ప్రయోజనం వర్తిస్తుంది. దీంతో ఆయనకు నెలకు సుమారు రూ. 42,000 పెన్షన్ అందనుంది. భవిష్యత్తులో ఆయన 80 ఏళ్ల వయసు దాటితే, నిబంధనల ప్రకారం పెన్షన్ మొత్తం మరింత పెరగనుంది.

**ఎమ్మెల్యేగా ధన్‌ఖడ్ ప్రస్థానం**

జగదీప్ ధన్‌ఖడ్ 1993లో జరిగిన రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై అజ్మీర్ జిల్లాలోని కిషన్‌గఢ్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 1998 వరకు ఆయన ఎమ్మెల్యేగా కొనసాగారు. ఆ సమయంలో అసెంబ్లీ రూల్స్ కమిటీలో సభ్యుడిగా కూడా సేవలు అందించారు. ఎమ్మెల్యేగా, లోక్‌సభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన ఆయన, 2022లో భారత ఉపరాష్ట్రపతిగా అత్యున్నత స్థాయికి చేరుకున్నారు. ఇప్పుడు ఆయన రాజస్థాన్ నుంచి పెన్షన్ పొందే మాజీ శాసనసభ్యుల జాబితాలో చేరనున్నారు.

# మారుతున్న అంతర్జాతీయ సమీకరణాలు

## మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి - శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరన్న రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ,ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి**

ట్రంప్ సుంకాల బాదుడు వేళ అంతర్జాతీయ సమీకరణాలు మాతరుతు న్నాయి. మోడీ చైనా పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శాశ్వత మిత్రులు, శతృవులు ఉండరని రాజ్‌నాథ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నారు. ఆయా దేశాల మధ్య శాశ్వత మిత్రత్వం.. శత్రుత్వం అంటూ ఏమీ ఉండదని, అలాగే శాశ్వత మిత్రులు కాని, శత్రువులు కాని ఉండరని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కేవలం ఏదేశానికి తగ్గట్లుగా ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే రక్షణరంగంలో ఆత్మనిర్భరత సాధించడం అత్యావశ్యకమని ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొని మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి-ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రధాని మోదీ చైనా పర్యటన నేపథ్యంలో భారత్ అనుసరిస్తోన్న వైఖరిని వెల్లడించారు. ప్రపంచం వేగంగా మారుతోంది. అదే సమయంలో కొత్త సవాళ్లు పుట్టుకొస్తున్నాయి. మహమ్మారులు, ఉగ్రవాదం, ప్రాంతీయ ఘర్షణలు వంటి వాటితో ఈ శతాబ్దం అత్యంత సవాలుతో కూడి ఉందని అర్థమవుతోంది.



ఈనేపథ్యంలో మన వ్యూహాత్మక అవసరాల దృష్ట్యా.. ఆత్మనిర్భరత అనేది అత్యావశ్యకం అన్నారు. మనకు శాశ్వత శత్రువులు, మిత్రులు ఉండరు. శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి. భారత్ ఎవరినీ శత్రువుగా పరిగణించదని కూడా వెల్లడించారు. మన రైతులు, వ్యాపారవేత్తల ప్రయోజనాలే మనకు ముఖ్యం. ప్రస్తుతం మారుతున్న భౌగోళిక రాజకీయాల కారణంగా రక్షణ పరంగా విదేశాలపై ఆధారపడటం సరైన ఎంపిక కాదని స్పష్టమవుతోందని అన్నారు. స్వావలంబన అనేది మన ఆర్థిక వ్యవస్థకు, భద్రతకు అత్యవసరం. 2014లో మన రక్షణ రంగం ఎగుమతుల విలువ రూ.700 కోట్లు-. ఇప్పుడది రూ.24వేల కోట్లకు చేరింది. ఈ గణాంకాలు చూస్తుంటే.. భారత్ ఒక కొనుగోలుదారుగానే మిగలకుండా ఎగుమతిదారుగా మారుతుందని వెల్లడవుతోంది. ఇక మన బలగాలు స్వదేశీ పరికరాలతో లక్ష్యాలపై కచ్చితత్వంతో చేసిన దాడులు.. దూరదృష్టి, సమన్వయానికి నిదర్శనం. అలాంటి సన్నద్ధత లేకపోతే ఏ మిషన్ విజయవంతం కాదని మంత్రి రాజస్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత్‌ను మిత్ర దేశం అంటూనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై సుంకాల మోత మోగించారు. రష్యా నుంచి ముడిచమురు కొంటున్న భారత్‌పై ఒత్తిడి తెచ్చేందుకు గతంలో విధించిన 25 శాతానికి అదనంగా మరో 25 శాతం సుంకాలు విధించారు. అవి ప్రస్తుతం అమలవుతున్నాయి. ఈ తరుణం లోనే ఏడేళ్ల తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.

అయితే ఆసియాలో బలమైన కూటమి ద్వారా అమెరికాను ఎదుర్కోవాలన్న అభిప్రాయం కూడా బలపడుతోంది. భారత్, చైనాలు సఖ్యతగా ఉంటే ఎలాంటి ఒత్తిళ్లనైనా తట్టుకోవచ్చు అంటున్నారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పురస్కారం అందుకున్న బాలయ్య...

## హాజరైన బండి సంజయ్, నారా లోకేశ్

**హైదరాబాద్ ఆగస్టు 30 ఆంధ్ర ప్రగతి**




ప్రముఖ నటుడు, హిందూపురం శాసనసభ్యుడు బాలకృష్ణ తన సినీ జీవితంలో ఒక అరుదైన మైలురాయిని అందుకున్నారు. ఆయన ప్రతిష్ఠాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (గోల్డ్ ఎడిషన్)లో స్థానం సంపాదించారు. భారత చలన చిత్ర పరిశ్రమ నుంచి ఈ పురస్కారానికి ఎంపికైన తొలి నటుడిగా ఆయన అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. 50 ఏళ్లుగా చిత్ర పరిశ్రమకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా బాలకృష్ణకు ఈ గౌరవం దక్కింది.హైదరాబాద్‌లో వైభవంగా జరిగిన ఒక కార్యక్రమంలో బాలకృష్ణ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఆంధ్రప్రదేశ్ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి చేతుల మీదుగా బాలకృష్ణ ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ బాలకృష్ణపై ప్రశంసల వర్షం కురిపించారు. “ఒక చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరిగి రాయాలన్నా అది ఒక్క బాలయ్య బాబుతోనే సాధ్యం. ఆయన అందరికీ బాలయ్య అయితే, నాకు మాత్రం ముద్దుల మావయ్య” అని అన్నారు. 50 ఏళ్లుగా సినిమా, రాజకీయ రంగాలలో ఆయన తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని లోకేశ్ కొనియాడారు.బాలకృష్ణ ఎప్పుడూ యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా ఉంటారని, ఆయన సినీ ప్రస్థానంలో చారిత్రక, జానపద, ఆధ్యాత్మికం, సైన్స్ ఫిక్షన్ వంటి ఎన్నో విభిన్న జానర్లలో నటించి మెప్పించారని గుర్తుచేశారు. “బాలయ్య బాబుది భోళాశంకరుడి మనస్తత్వం, అందుకే సినీ పరిశ్రమ ఆయన్ను అంతగా ప్రేమిస్తుంది. బసవతారకం ఆసుపత్రి ఆయనలోని మానవత్వానికి నిదర్శనం. ఓటీటీలో కూడా ‘అన్‌స్టాపబుల్’ అంటూ అద్భుతంగా రాణించారు. ఆయనకు ఈ పురస్కారం రావడం తెలుగు జాతికి గర్వకారణం” అని లోకేశ్ పేర్కొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 31 ఆగస్టు 2025




# చిన్నస్వామి వద్ద తొక్కిసలాట ఘటన

## • మృతుల కుటుంబాలకు ఆర్సీబీ నష్టపరిహారం

బెంగళూరులో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు ఆర్సీబీ యాజమాన్యం నష్టపరిహారం ప్రకటించింది. ఐపీఎల్ 2025 ట్రోఫీ నెగ్గిన తర్వాత, జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట తొక్కిసలాట జరిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి వేలాది మంది అభిమానులు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియానికి వచ్చారు. అయితే ఈ సమయంలో స్టేడియంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తూ, పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు దూకి వెళ్లారు. ఈ క్రమంలో అభిమానుల మధ్య చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట ఘటనపై దాదాపు 3 నెలల తరువాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ స్పందించింది. ఇది అనుకోకుండా జరిగిన దురదృష్టకర సంఘటనగా పేర్కొన్న ఆర్సీబీ తాజాగా శనివారం, ఆగస్టు 30న భారీ ప్రకటన చేసింది. చిన్నస్వామి వద్ద జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు నష్టపరిహారంగా అందిస్తామని ప్రకటించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆర్సీబీ కేర్స్ ప్రారంభించింది. తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ షేర్ చేయడం ద్వారా ఈ విషయాన్ని ప్రకటించింది. ఐపీఎల్ ఫ్రాంచైజీ బెంగళూరు కేర్స్ పేరుతో ఒక మంచి పనిని ప్రారంభించింది. 'జూన్ 4, 2025న మా హృదయాలు ముక్కలయ్యాయి. బెంగళూరు కుటుంబానికి చెందిన 11 మంది సభ్యులను కోల్పోవాల్సి వచ్చింది. వారు ఎప్పటికీ ఆర్సీబీ ఫ్యామిలీలో భాగం. ఇది మన నగరం (బెంగళూరు), మన సొసైటీ. మన జట్టును అందరి నుంచి ఇది వేరు చేస్తుంది. తొక్కిసలాటలో చనిపోయిన వారి జ్ఞాపకాలు మన హృదయాలలో ఎప్పటికీ నిలిచి ఉంటాయి' అని ఆర్సీబీ పోస్ట్ చేసింది. సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారా కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఎంత డబ్బు ఇచ్చినా చనిపోయిన మనుషులు లేరన్న లోటును తీర్చలేము. కానీ మొదటి అడుగుగా బెంగళూరు ఆ వ్యక్తుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు. వారి కుటుంబాల సంరక్షణకు ఒక వాగ్దానం' అని పేర్కొంది.

# టీమిండియా మెంటార్‌గా ధోనీ!

## స్పెషల్ ఆఫర్ ఇచ్చిన బీసీసీఐ

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) స్పెషల్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. టీమిండియా మెంటార్‌గా కొనసాగాలని ధోనీని బీసీసీఐ కోరినట్లు వార్తలు వస్తున్నాయి. టీ20 ప్రపంచకప్ 2021 సమయంలో ధోనీని బీసీసీఐ తాత్కలిక మెంటార్‌గా నియమించింది. కేవలం ఆ టోర్నీ వరకే సేవలు అందించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత ధోనీకి ఎలాంటి బాధ్యతలు ఇవ్వలేదు. ఈ సారి మాత్రం ఇలా షార్ట్ టర్మ్ కాకుండా.. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అతని చురుకైన వ్యూహాలను సుదీర్ఘంగా వాడుకోవాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతన్ని మరోసారి మెంటార్‌గా నియమించేందుకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆఫర్‌ను ధోనీ స్వీకరిస్తాడా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అంతేకాకుండా ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా ఉన్న గౌతం గంభీర్ ఇందుకు అంగీకరిస్తాడా అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. మెంటార్ ధోనీ విషయంలో గంభీర్ సానుకూలంగా ఉండకపోవచ్చని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసలు ధోనీ అంటేనే గంభీర్‌కు పడదు. ధోనీ సారథ్యంలో భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్ 2011 జట్లలో గంభీర్ కూడా సారథిగా ఉన్నాడు. ఈ రెండు టోర్నీల ఫైనల్లో గంభీర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. కానీ ఈ గెలుపు క్రెడిట్ మొత్తం ధోనీకే దక్కిందని గంభీర్ అనేక ఇంటర్వ్యూల్లో అసంతృప్తి వ్యక్తం చేశాడు. సమష్టిగా రాణిస్తేనే విజయాలు దక్కుతుందని చెప్పే గంభీర్.. ధోనీని మెంటార్‌గా నియమించేందుకు స్వీకరిస్తాడా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇటీవల ఈ ఇద్దరూ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న వీడియో వైరల్‌గా మారింది. ఐదేళ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ.. కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. ప్రస్తుతం 44 ఏళ్లు ఉన్న ధోనీ.. వచ్చే ఏడాది ఐపీఎల్ ఆడుతాడా లేదా అనేది ఆసక్తికరంగా




మారింది. ధోనీ మాత్రం తాను ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సీజన్ ప్రారంభానికి ముందు తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పాడు.

# ప్రొ కబడ్డీ చీఫ్ గెస్ట్‌గా వైభవ్

2025 ప్రొ కబడ్డీ సీజన్ 12 ఘనంగా ప్రారంభమైంది. విశాఖపట్టణం వేదికగా తొలి అంచె పోటీలు జరగనున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం గ్రాండ్‌గా ఓపెనింగ్ సెర్మనీ జరిగింది. ఈ సెలబ్రేషన్స్‌కు ఐపీఎల్ సంచలనం 14ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. వేడుకల్లో పాల్గొనేందుకు శుక్రవారం సాయంత్రమే వచ్చిన వైభవ్‌కు, నిర్వహకులు ఘన స్వాగతం పలికారు. అయితే మ్యాచ్ ప్రారంభానికి ముందు వైభవ్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు. అందరి చూపును 14ఏళ్ల వైభవ్ ఆకర్షించాడు. ఈ క్రమంలోనే కబడ్డీ మ్యాట్‌పై బ్యాట్ పట్టుకొని క్రికెట్ ఆడాడు. ఆ తర్వాత ప్లేయర్స్‌తో కలిసి సరదాగా కాసేపు కబడ్డీ కూడా ఆడి ఆకట్టుకున్నాడు. అనంతరం వైభవ్ సూర్యవంశీ చేతుల మీదుగా ఈవెంట్ ప్రారంభం అయ్యింది. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ కార్యక్రమంలో కబడ్డీ లెజెండరీ ప్లేయర్ పర్‌దీప్ నర్వాల్‌ను సన్మానించారు. కాగా పర్‌దీప్ ప్రొ కబడ్డీ లీగ్ చరిత్రలోనే 1801 రైడ్ పాయింట్లు సాధించి, ఈ టోర్నీలో అత్యధిక రైడ్ పాయింట్లు సాధించిన ప్లేయర్‌గా టాప్‌లో కొనసాగుతున్నాడు. 2025 ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేశాడు. 14ఏళ్ల 23 రోజులకే ఐపీఎల్‌లో డెబ్యూ మ్యాచ్ ఆడాడు. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో అతిపిన్న వయస్కుడిగా రికార్డు సాధించాడు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన ఈ బిహారీ ప్లేయర్ క్రికెట్ ప్రపంచాన్ని ఆకర్షించాడు. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 35 బంతుల్లోనే సెంచరీ బాది ఆశ్చర్యపర్చాడు. దీంతోనే ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన, అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. కాగా, ఈ సీజన్‌ను తెలుగు టైటాన్స్ ఓటమితో ఆరంభించింది. తమిళ్ తలైవాస్- తెలుగు టైటాన్స్ జట్ల మధ్య ఈ సీజన్ ఓపెనింగ్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ జట్టు 38-35 తేడాతో తెలుగు టైటాన్స్‌ను ఓడించింది. అర్జున్ దేశ్వాల్ సూపర్ 10 నమోదు చేయగా, పవన్ సెహ్రావత్ 9 పాయింట్లు సాధించాడు. ఈ ఇద్దరూ తమిళ్ తలైవాస్ విజయంలో కీలక పాత్ర పోషించారు.




# రాజస్థాన్ రాయల్స్‌కు రాహుల్ ద్రవిడ్ గుడ్ బై!



రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి రాహుల్ ద్రవిడ్ తప్పుకున్నాడు. ఈ విషయాన్ని రాజస్థాన్ రాయల్స్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ ఇచ్చిన అదనపు బాధ్యతలను స్వీకరించేందుకు ద్రవిడ్ నిరాకరించినట్లు పేర్కొంది. రాహుల్ ద్రవిడ్ అందించిన సేవలకు రాజస్థాన్ రాయల్స్ కృతజ్ఞతలు తెలిపింది. పింక్ జెర్సీలో మీ ఉనికి యువ ఆటగాళ్లతో పాటు అనుభవజ్ఞులకు కూడా స్ఫూర్తినిచ్చింది. మీరు ఎప్పటికీ ఒక రాయల్. మీ సేవలకు ధన్యవాదాలు'అనే క్యాప్షన్‌తో వీడ్కోలు పోస్ట్‌ను షేర్ చేసింది. మరో పోస్ట్‌లో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసిందని పేర్కొంది. 'రాజస్థాన్ రాయల్స్ జట్టు హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగిసింది. రాహుల్ చాలా ఏళ్లుగా రాజస్థాన్ రాయల్స్ ప్రయాణంలో కీలక వ్యక్తిగా ఉన్నారు. ఆయన నాయకత్వం ఒక తరాన్ని ప్రభావితం చేసింది. జట్టులో బలమైన విలువలను నింపింది. ఫ్రాంచైజీ సంస్కృతిపై చెరగని ముద్ర వేసింది. ఫ్రాంచైజీ నిర్మాణ సమీక్షలో భాగంగా.. రాహుల్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. కానీ ఆయన అందుకు నిరాకరించారు. రాజస్థాన్ రాయల్స్‌తో పాటు ఆటగాళ్లు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది అభిమానులు రాహుల్ ద్రవిడ్ సేవలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.'అని పేర్కొంది. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 46 మ్యాచ్‌లు ఆడిన ద్రవిడ్.. గతేడాది హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. టీ20 ప్రపంచకప్ 2024 అనంతరం టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకున్న ద్రవిడ్.. ఐపీఎల్‌లో కోచ్‌గా రీఎంట్రీ ఇచ్చాడు. అతని పర్యవేక్షణలో రాజస్థాన్ రాయల్స్ 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచింది. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు వేటుకు గురైన రెండో హెడ్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ నిలిచాడు. ఇప్పటికే కోల్‌కతా నైట్‌రైడర్స్ తమ హెడ్ కోచ్ బాధ్యతల నుంచి చంద్రకాంత్ పండిట్‌ను తప్పించింది. ఐపీఎల్ 2023 సీజన్‌కు ముందు అతను ఆ జట్టులో చేరగా.. ఐపీఎల్ 2024 టైటిల్‌ను కేకేఆర్ గెలుచుకుంది. కానీ ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది.



# సల్మాన్ నిజామ్ పరుగుల సునామీ

మన దేశంలో టాలెంటుకు కొరత లేదు. ఈ దేశంలో ప్రతిరోజూ కొత్త కొత్త స్టార్లు వెలుగులోకి వస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో అనేక రాష్ట్రాలలో టీ20 లీగ్‌లు జరుగుతున్నాయి. ఇక్కడ పరుగుల సునామీ క్రియేట్ చేస్తున్నారు. ఇప్పుడు కేరళ క్రికెట్ లీగ్‌లో సల్మాన్ నిజార్ బ్యాటింగ్ తుఫాను చూసి అందరూ ఆశ్చర్యపోయారు. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టి ఒక రికార్డు సృష్టించాడు. దీంతో ఒకే ఓవర్‌లో 40 పరుగులు రాబట్టాడు. కేరళ క్రికెట్ లీగ్‌లో అదానీ తిరువనంతపురం రాయల్స్, కలికట్ గ్లోబ్‌స్టార్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అభిమానులకు ఒక అద్భుతమైన ఎక్స్‌పీరియన్స్ ఎదురైంది. కలికట్ గ్లోబ్‌స్టార్ జట్టు 18 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి కేవలం 115 పరుగులు మాత్రమే చేసింది. ఆ సమయంలో 13 బంతుల్లో 17 పరుగులు చేసి క్రీజ్‌లో ఉన్న సల్మాన్ నిజార్‌పై అందరి ఆశలు నిలిచాయి. 19వ ఓవర్‌లో సల్మాన్ మొదట 5 సిక్స్‌లు కొట్టి, చివరి బంతికి ఒక పరుగు తీసుకున్నాడు. ఆ తర్వాత చివరి ఓవర్‌లో 6 సిక్స్‌లు కొట్టాడు. ఈ ఓవర్‌లో ఒక నోబాల్, వైడ్ కూడా ఉన్నాయి. ఈ విధంగా ఒకే ఓవర్‌లో ఏకంగా 40 పరుగులు వచ్చాయి. సల్మాన్ చివరి 12 బంతుల్లో 11 సిక్స్‌లు కొట్టాడు. ఈ రెండు ఓవర్లలో మొత్తం 71 పరుగులు వచ్చాయి. దీంతో అతని జట్టు 20 ఓవర్లలో 186 పరుగులు చేసింది. సల్మాన్ కేవలం 26 బంతుల్లోనే 86 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలిపించాడు. సల్మాన్ నిజార్ తన 86 పరుగుల ఇన్నింగ్స్‌లో మొత్తం 12 భారీ సిక్స్‌లు కొట్టాడు. ఈ కేరళ క్రికెట్ లీగ్ 2025 సీజన్‌లో సల్మాన్ విధ్వంసం క్రియేట్ చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో కూడా అతను 26 బంతుల్లో అజేయంగా 48 పరుగులు, 34 బంతుల్లో 51 పరుగులు చేశాడు. ఇదే సీజన్‌లో మరోసారి అతను 44 బంతుల్లో 77 పరుగులు కూడా చేశాడు. ఐపీఎల్ 2025లో మహేంద్ర సింగ్ ధోని నేతృత్వంలోని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు సల్మాన్‌ను ట్రయల్స్‌కు పిలిచింది. అతని ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఐపీఎల్ 2026 వేలంలో భారీ మొత్తం పలికే అవకాశం ఉంది.

# ఆసియా కప్ మ్యాచ్ టైమింగ్స్‌లో మార్పు




ఆసియా కప్ 2025 ప్రారంభానికి మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి మొదలవుతుంది. ఇందులో ఆసియాలోని 8 జట్లు తలపడనున్నాయి. అయితే, టోర్నమెంట్ ప్రారంభానికి ముందు ఒక పెద్ద అప్‌డేట్ వచ్చింది. ఆసియా కప్ మ్యాచ్‌ల సమయాలలో ఒక ముఖ్యమైన మార్పు చేశారు. ఈ టోర్నమెంట్ యూఏఈ (దుబాయ్)లో జరుగుతుంది. నిజానికి, ఈ మ్యాచ్‌లు యూఏఈ కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. కానీ, పగటిపూట ఎక్కువగా వేడిగా ఉండటం వల్ల మ్యాచ్‌ను అరగంట ఆలస్యంగా, అంటే సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభించాలని నిర్ణయించారు. ఆసియా కప్ 2025 ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, ఇప్పుడు షెడ్యూల్‌లో మార్పు కారణంగా, భారత్‌లో ఈ మ్యాచ్‌లను రాత్రి 8 గంటల నుంచి ప్రత్యక్షంగా చూడవచ్చు. యూఏఈలో సెప్టెంబర్ నెలలో దాదాపు 40 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. ఈ వేడి నుంచి ఆటగాళ్లకు కాస్త ఉపశమనం లభించడానికి మ్యాచ్ సమయాన్ని అరగంట పెంచారు. క్రికెట్ బోర్డు ఈ సమయాన్ని మార్చాలని బ్రాడ్‌కాస్టర్స్‌ను కోరింది. ఆ తర్వాత భరించలేని వేడిని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆసియా కప్‌లో ఫైనల్‌తో కలిపి మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. వీటిలో 18 మ్యాచ్‌ల సమయాలను అరగంట పెంచారు. ఈ 18 మ్యాచ్‌లు డే-నైట్ మ్యాచ్‌లు. అయితే, సెప్టెంబర్ 15న యూఏఈ, ఒమన్ మధ్య జరిగే పగటి మ్యాచ్ సమయాలలో ఎలాంటి మార్పు లేదు. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతుంది.

# అల్లు అరవింద్ ఇంట విషాదం

## అల్లు రామలింగయ్య సతీమణి కన్నుమూత
## భౌతిక కాయం సదర్శించిన నివాళి అర్పించిన ప్రముఖులు





అల్లు అరవింద్ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి, దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ (94) కన్నుమూశారు. గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ వార్త తెలిసిన వెంటనే చిరంజీవి కుటుంబం అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, అల్లు అర్జున్‌లు షూటింగ్ నిమిత్తం మైసూర్, ముంబయిలో ఉన్నారు. మధ్యాహ్నం వారు హైదరాబాద్ చేరుకున్నారు. కనకరత్నమ్మ మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించేందుకు అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నివాసం వద్ద బందోబస్తు ఏర్పాటు-చేశారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని చిరంజీవి అన్నారు. మా అత్తయ్య.. దివంగత అల్లు రామలింగయ్య భార్య కనకరత్నమ్మ శివైక్యం చెందడం ఎంతో బాధాకరం. మా కుటుంబాలపై ఆమె చూపిన ప్రేమ, ధైర్యం, జీవిత విలువలు ఎప్పటికీ మాకు ఆదర్శం. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను‘ అని తెలిపారు. కనక రత్నమ్మ గారి జీవితం, కుటుంబం కోసం చూపిన సేవ, ప్రేమ, మరియు ధైర్యం ఎల్లప్పుడూ అల్లు కుటు-ంబం కోసం మార్గదర్శకంగా నిలుస్తుంది. దివంగత అల్లు రామలింగయ్య సతీమణి కనకరత్నమ్మ కన్నుమూశారని తెలిసి చింతిస్తున్నాను. చెన్నైలో ఉన్నప్పటినుంచి ఎంతో ఆప్యాయత చూపేవారు. చుట్టూఉన్నవారిపై అమితమైన ప్రేమాభిమానాలు చూపేలా తన కుమార్తె సురేఖను తీర్చిదిద్దారు. కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. అల్లు అరవింద్‌కు, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు. వార్తతెలిసిన

వెంటనే అల్లు అర్జున్ కూడా చేరుకున్నారు. నానమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న అల్లు అర్జున్ ముంబైలో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం నానమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే అల్లు అరవింద్ ఇంటికి చేరుకున్న మెగాస్టార్ చిరంజీవి, ఆయన సతీమణి సురేఖ తన తల్లి మరణంతో శోకసంద్రంలో ఉన్న అల్లు అరవింద్, అలాగే తీవ్ర దుఃఖంలో ఉన్న అల్లు అర్జున్‌ను చిరంజీవి ఓదార్చారు. ఇక నానమ్మ మీద ఉన్న ప్రేమతో అల్లు అర్జున్ చిరంజీవి ఎదుట కంటతడి పెట్టు-కున్నారు. మరోవైపు అల్లు కనకరత్నమ్మ మృతి పట్ల సినీ ప్రముఖులు, అభిమానులు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. పవన్ కల్యాణ్ సతీమణి కూడా హాజరయ్యారు. అయితే తన అమ్మమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న నటుడు రామ్ చరణ్ మైసూరులో తన సినిమా షూటింగ్‌ను మధ్యలో ఆపేసి హుటాహుటిన హైదరాబాద్ వచ్చారు. అనంతరం అమ్మమ్మ మృతదేహాన్ని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. ఈ క్రమంలోనే మేనమామ అరవింద్‌తో పాటు- అల్లు అర్జున్‌ని రామ్ చరణ్ ఓదార్చారు. పెద్ది సినిమా షూటింగ్‌లో మధ్యలో ఆపేసి రామ్ చరణ్ హైదరాబాద్ చేరుకున్నారు. నటులు వెంకటేశ్, బ్రహ్మానందం, దర్శకుడు త్రివిక్రమ్ ఆమెకు నివాళి అర్పించారు. పలువురు సినీ ప్రముఖులు వచ్చి పలకరించారు.

# ఎమోషనల్ స్టోరీ లైన్‌లో ఘాటీ

## విడుదల కోసం అభిమానుల ఆసక్తి




స్టార్ బ్యూటీ అనుష్క శెట్టి లీడ్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటి' ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఎప్పుడు ఎప్పుడు విడుదల అవుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఇప్పుడు ఈ చిత్రం సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అయింది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ కూడా శరవేగంగా జరుపుతున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రం తాజాగా సెన్సార్ పనులు కూడా ముగించుకుంది. కాగా ఈ సినిమాకు సెన్సార్ బోర్డు యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ సినిమాలో శీలవతి పాత్రలో అనుష్క స్టన్నింగ్ పర్ఫార్మెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకోనుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్ర రన్-టైమ్‌ను 2 గంటల 37 నిమిషాలకు లాక్ చేశారు మేకర్స్. కాగా ఈ సినిమాలోని యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయని చిత్ర యూనిట్ వెల్లడించింది. ఈ సినిమా కథ ఎమోషనల్ జర్నీగా ప్రారంభమై, ఇంటర్వెల్ వరకు సున్నితంగా నడిచినప్పటికి, ఇంటర్వెల్ తర్వాత మాత్రం ఆడియన్స్‌ను పూర్తిగా షాక్‌కు గురిచేయడం ఖాయం అంటున్నారు. ఇంటర్వెల్ తర్వాత కథ ఒక్కసారిగా అతి తీవ్ర యాక్షన్ మోడ్ లోకి వెళ్లి, గంజాయి మాఫియా నేపథ్యం పై రగిలే కథతో ప్రేక్షకులను సీట్ ఎడ్జ్‌లో కూర్చోబెట్టనుందట. కోట్లాది అభిమానులను సంపాదించుకున్న అనుష్క పెద్దగా సినిమాలు చేయక పోవడంతో, ఆమె అభిమానులు కొత్త సినిమా కోసం చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారు.

# యూఎస్‌లో ‘ఓజీ’ సెన్సేషన్...

## రిలీజ్‌కు ముందే రికార్డుల మోత



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, యువ దర్శకుడు సుజిత్ కాంబినేషన్‌లో తెరకెక్కిన ‘ఓజీ’ అమెరికాలో సంచలనాలు నమోదు చేస్తోంది. ఈ మూవీకి అత్యంత వేగంగా ఐదు లక్షల డాలర్ల ( (సుమారు రూ. 4.15 కోట్లు) )కు పైగా ప్రీమియర్స్ ప్రీ సేల్స్ జరిగినట్లు మేకర్స్ ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా ప్రకటించారు. “క్షణక్షణమొక తల తెగి పడెలే” అంటూ టైటిల్ సాంగ్‌లోని లిరిక్‌ను షేర్ చేసింది. కాగా, ఈ మూవీ సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుండగా ముందు రోజే (సెప్టెంబర్ 24న) అమెరికాలో ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు. డీవీవీ దానయ్య ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో పవన్ సరసన కథానాయికగా ప్రియాంక మోహన్ నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటిస్తుండగా.. అర్జున్ దాస్, శ్రీయా రెడ్డి, నారా రోహిత్ కు కాబోయే భార్య సిరి లేళ్ల లాంటివారు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తమన్ బాణీలు అందిస్తున్నారు.

# అటవీ నేపథ్యంలో అద్భుత ప్రేమ కథ



బబుల్‌గమ్ సినిమాతో సక్సెస్‌ఫుల్‌గా డెబ్యు చేసిన యంగ్ హీరో రోషన్ కనకాల, తన అప్ కమింగ్ మూవీ ‘మోగ్లీ 2025’లో పూర్తిగా భిన్నమైన పాత్రలో నటిస్తున్నారు. తన తొలి చిత్రం కలర్ ఫోటోతో జాతీయ అవార్డు గెలుచుకున్న దర్శకుడు సందీప్ రాజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న మోగ్లీ 2025 పోస్టర్లు, పుట్టినరోజు స్పెషల్ గ్లింప్స్‌తో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ‘ది వరల్డ్ ఆఫ్ మోగ్లీ’ గ్లింప్స్‌ను లాంచ్ చేశారు. గ్లింప్స్ నాని వాయిస్‌తో ప్రారంభమవుతుంది. 2025 లో అటవీ నేపథ్యంలో జరిగే ప్రేమకథను అద్భుతంగా చూపించారు. దర్శకుడు సందీప్ రాజ్ ప్రేమకథను ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్‌లో ఫ్రెష్ విజువల్స్, హత్తుకునే ఎమోషన్స్‌తో అద్భుతంగా తెరకెక్కించారు. రోషన్ కనకాల రగ్గడ్ ఇంటెన్స్ అవతార్‌లో అదరగొట్టాడు. గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ లో హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ ప్రేక్షకుల కోసం ఒక అద్భుతమైన సినిమాని చేశామని అన్నా రు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ “గ్లింప్స్ లాంచ్ చేసిన రామ్ చరణ్‌కి థాంక్యూ. వాయిస్ ఓవర్ ఇచ్చిన నానికి ధన్యవాదాలు”అని తెలియజేశారు.

# మీనాక్షి జోరు జీరోకి దగ్గరలో!



టాలీవుడ్ కి ఉవ్వెత్తున దూసుకొచ్చింది మీనాక్షి చౌదరి. తొలి సినిమా ఇచట వాహనములు నిలుపరాదుతో డీసెంట్ హిట్ అందుకుంది. ఆ సినిమా రిలీజ్ కు ముందే అమ్మడిలో ప్రతిభను గుర్తించిన గురూజీ త్రివిక్రమ్ సక్సెస్ అవుతుందని ముందే జోస్యం చెప్పారు. ఆయన అన్నట్లుగానే సక్సెస్ అయింది. వరుస అవకాశాలతో బిజీ నటిగా మారింది. గుంటురు కారంలో సెకెండ్ లీడ్ ఛాన్స్ ఇచ్చి గురూజీ సైతం ప్రోత్స హించారు. అంతకుముందే హిట్ ది సెకెండ్ కేస్ తో మరోహిట్ ఖాతాలో వేసుకుంది. అదే సమయంలో కోలీవుడ్ లో కోలై చిత్రంతో లాంచ్ అయింది. అక్కడా అనుకున్నట్లుగా అవకాశాలు బాగానే వరించాయి. ఆరంభంలో దళపతి విజయ్ సరసన ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ లో ఛాన్స్ అందు కుంది. మొత్తంగా గత ఏడాది ఆరు సినిమాలతో ప్రేక్షకుల మధ్యలోనే ఉంది. కానీ వాటిలో విజయాలెన్ని అంటే? ఒకటి రెండే కనిపిస్తున్నాయి. మరి ఈ వైఫల్యాలు మీనాక్షి జోరుకు బ్రేక్ లు వేసాయా? ఆజోరు జీరోకి కూడా పడిపోయే అవకాశం ఉందా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం తో బ్లాక్ బస్టర్ అందుకుంది. అదీ సెకెండ్ లీడ్ లోనే. సినిమా పెద్ద విజయం సాధించినా? చేతిలో కొత్త సినిమాలైతే ఏవీ కనిపించలేదు. ప్రస్తుతం అనగనగా ఒక రోజు అనే సినిమా చేస్తోంది. ఈ సినిమా ప్రారంభమైన దగ్గర నుంచి మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు. ఇది మీనాక్షి కెరీర్ లో ఏమాత్రం ఊహించనది. అమ్మడు స్పీడ్ కు స్టార్ లీగ్ లో చేరడం పెద్ద పనిగా కనిపించలేదు. సక్సెస్ తో వచ్చిన గుర్తింపు..పెర్ఫార్మర్ కావడంతో? ఆ ట్యాలెంట్ తో స్టార్ లీగ్ ఈజీ అనుకున్నా? చేతిలో ఛాన్సులు లేకపోవడం అన్నది వెనక్కి లాగుతోంది. మరి అమ్మడు ఈ దశను ఎలా దాటుంతుందో చూడాలి. ప్రస్తుతం నాయికల మధ్య పోటీ ఎలా ఉంది? అన్నది చెప్పాల్సిన పనిలేదు. ట్యాలెంట్ తో పాటు అదృష్టం కూడా ఉంటేనే అవకాశాలు వస్తున్నాయి. పైగా మీనాక్షి చౌదరి కొన్ని పరిమితులతోనే నటిగా కొనసాగుతోంది. గ్లామర్ పాత్రలకు తొలి నుంచి దూరంగానే ఉంది. ఆ కారణంగానూ కొన్ని అవకాశాలు కోల్పోయింది. మరి ఇప్పుడు ఛాన్సులు లేని వేళ సడలింపు ఇస్తుందా? ఇచ్చినా ఇండస్ట్రీ కొత్త చాన్సులు కల్పిస్తుందా? అన్నది వేచి చూడాలి.

